




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 279 | కర్నూలు | బుధవారం నవంబర్ 05 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# గ్రామీణ రహదారులకు మహర్దశ

**సాస్కి నిధులతో రోడ్ల పునర్నిర్మాణం**
**తోణమే పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్దరణ**
**నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరగాలి**
**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్**



హైదరాబాద్,నవంబర్ 4 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది.. సాస్కి.. పథకం కింద ఆంధప్రదేశ్‌కు రూ.2వేల కోట్లు మంజూరు చేశారు.. ఈ నిధులను వినియోగించి గ్రామాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మిం చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ , గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ ఉండదు అని స్పష్టం చేశారు..రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు ప్రమాణాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నిర్మాణం ప్రారంభమైన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ తప్పనిసరి.. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు జరిగినా, అవకతవకలు నమోదైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరిగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, బలమైన రహదారులు అందించడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. సాస్కి'పథకం ద్వారా నిధులను సద్వినియోగం చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజలకు 'సాస్కి' నిధుల ఫలాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులకి పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు రూ.2 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఆజ్ఞాపించారు. రోడ్ల నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ అధికారులు పరిశీలించాలని హుకుం జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మరో ముందడుగు వేశామని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఎపీలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించడానికి కేందప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధప్రదేశ్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చిందని వ్యాఖ్యానించారు. ఈ నిధులతో ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఈ క్రమంలో దెబ్బతిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో ఏపీకి సాస్కి నిధులు సమకూరాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామని సూచించారు. ఈ నేపథ్యంలో సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి సాస్కి నిధులు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనా, అధికార యంత్రాంగంపైనా ఉందని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దని మార్గనిర్దేశర చేశారు పవన్. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని హుకుం జారీ చేశారు. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలని ఆజ్ఞాపించారు. తాను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్లి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని హెచ్చరించారు,. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయొచ్చు. పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎప్పటికప్పుడు ఏపీలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తున్నాం. సాస్కి నిధులు విడుదల చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే పక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో ఉంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

అమరావతి, నవంబరు4 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 70వ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం) నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్‌కు



అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఒక్కొక్కరి దగ్గరికి వెళ్లి వినతి పత్రాలు స్వీకరిస్తున్నారు మంత్రి లోకేష్. వారిని అప్యాయంగా పలుకరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. అప్పటికప్పుడే ఆయా సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు దాదాపు 2 వేల మందిని కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు మంత్రి లోకేష్. ఈ క్రమంలో ప్రతి ఒక్కరితో ఫొటోలు దిగుతున్నారు. చివరి వ్యక్తిని కలిసే వరకు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కొనసాగనుంది.

## భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ..

**కేంద్రమంత్రి రామ్మోహన్ కీలక వ్యాఖ్యలు**



విజయనగరం, నవంబరు4 : ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం విమానాశ్రయం నిలుస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఇవాళ (మంగళవారం) భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ పనులని రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నాగమాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఉత్తరాంధ్రా సంస్కృతికి ప్రతిబింబంగా భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెలలో భోగాపురం విమానాశ్రయం నుంచి ట్రైయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు. శ్రీకాకుళం, భోగాపురంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విశాఖపటనంలో వచ్చే నెలలో జరుగనున్న అంతర్జాతీయ సమ్మిట్‌లో భోగాపురం విమానాశ్రయ పరిసరాల్లో పలు పరిశ్రమల స్థాపనకు తగిన నివేదిక అందజేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## జగన్ హయాంలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా.. అచ్చెన్నాయుడు ఫైర్

అమరావతి, నవంబరు4 : కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు. కడప జిల్లాలో ఏమి జరుగుతోందో చూడని అవినాశ్‌కి.. ఇప్పుడు రైతులపై అంత ఆకస్మికంగా ప్రేమ ఎందుకు..? వచ్చిందని ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు



నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించి హెక్టార్‌కి రూ.50,000 చొప్పున అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఉల్లి రైతులకు రూ.104.57 కోట్ల లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టినప్పుడు క్వింటాకు రూ.1200 వెచ్చించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్ నందు సుమారు రూ.17. 22 కోట్ల విలువ గల ఉల్లి పంటను కొనుగోలు చేశామని చెప్పుకొచ్చారు. ఉల్లి పంట పాడవ్వకుండా రైతులకు తమ ప్రభుత్వం మేలు చేసిందని వివరించారు. 2020లో వైసీపీ హయాంలో ఉల్లి ధర పడిపోతే మద్దతు ధర రూ.770లు ప్రకటించడం తప్పా చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించి, రైతులకు కేవలం రూ.75 లక్షలు మాత్రమే చెల్లించిన విషయం అవినాష్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు.

## రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

**తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం**
**ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత**




అమరావతి,నవంబర్4 : రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు.

## మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

**రైతులకు అందిన సాయంపై జగన్ ఆరా**
**రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శ**
**సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది**
**కృష్ణా జిల్లాలో బాధిత రైతులను కలిసిన జగన్**

విజయవాడ,నవంబర్ 4 : మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు..



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
బుధవారం నవంబర్ 05 2025

# సంపాదకీయం

## బస్సుల ప్రమాదానికి కారణం ఏమిటీ

ఆర్థిక స్థిరత్వం ఉన్నవారు కార్లు కొనుగోలు చేస్తారు. సుదూర ప్రాంతాలలో ప్రయాణం చేయడానికి కార్ల మీదనే వెళుతుంటారు. మధ్యతరగతి, పేద వర్గాలకు చెందినవారు మాత్రం ఆర్టీసీ బస్సులోనే వెళ్తారు. నేటి కాలంలో కూడా పేదలకు, మధ్యతరగతి వారికి ఆర్టీసీ బస్సులు అనేది అత్యంత నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి. పైగా ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల చాలామంది మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను సుశిక్షితులైన డ్రైవర్లు నడుపుతారు. అందువల్లే చాలామంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. పైగా ఇటీవల కాలంలో ప్రైవేటు బస్సులలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చాలామంది ఆర్టీసీ బస్సులనే నమ్ముతున్నారు.ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు సమర్థవంతంగానే తోలుతున్నప్పటికీ.. బిజీ రోడ్లమీద ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురవుతున్నాయి. సోమవారం మీర్జాగూడ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణం కంకరలోడుతో వస్తున్న టిప్పర్. ఈ రోడ్డు మీద ఉన్న గుంతను తప్పించబోయి కంకరలోడు టిప్పర్ డ్రైవర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. రెండు వాహనాలు కూడా విపరీతమైన వేగంతో ఉండడం.. టిప్పర్ బస్సును అత్యంత వేగంగా ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. టిప్పర్ ఢీ కొట్టిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సును తోలుతున్న డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడువారం రోజుల వ్యవధిలోనే రెం డు బస్సు ప్రమాదాలు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు.. ప్ర భుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలిచా యి. కర్నూలు అగ్నిప్రమాదంలో 19 మంది, చేవెళ్ల ఆర్టీసీ దుర్ఘటనలో 20కి పైగా మరణించడంగ్భ్రాంతి కలిగించే అంశం. ప్రజాకర్షక ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలు, వాటికి అనుగుణంగా మౌలిక వస తులు, రవాణా వ్యవస్థను సిద్ధం చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటనలు సంభవిం చాయి.ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తూ, మరోవైపు పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపకపోవడం ఆర్టీసీ సంస్థ తీవ్ర వైఫల్యంగా పేర్కొనవచ్చు. సోమవారం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డ ప్ర మాదంలో మరణాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం, ఆర్టీసీ బస్సులో ఓవర్‌లోడింగ్ ఉండటమే. ఉచిత ప్రయాణ పథకం ద్వారా బస్సులలో రద్దీ విపరీతంగా పెరిగినప్పటికీ, సంస్థ అదనపు సర్వీసులను నడ పడానికి బదులు, ఉన్న బస్సుల్లోనే సీటిం గ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటుంది.ప్రజా రవాణా వ్యవ స్థ నిబంధనల ప్రకారం ఇది స్పష్టమైన ఉల్లంఘన. ప్రయాణికులకు భద్రత కల్పించడంలో ఆర్టీసీ విఫలమైంది. ఈ ఓవర్‌లో డింగ్‌కు బాధ్యులైన అధికారులపై, సిబ్బందిపై తక్షణమే నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ బస్సు ప్రమాదానికి మరో కీలక కారణం.. జాతీయ రహదారి (ఎన్‌హెచ్) విస్తరణ పనులు ఏళ్ల తరబడి నిలిచిపోవడం.రద్దీగా ఉండే ఈ మార్గాన్ని ఇరుకుగా ఉంచడం, మౌలిక సదుపాయాల లోపాన్ని తెలియజేస్తోంది. స్థానిక రాజకీయ వివాదాలు, పర్యావరణ అనుమతుల సాకులతో రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం అనేది అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది. ఓవర్‌లోడింగ్‌తో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, ఇరుకు రోడ్డుపై అతివేగంతో వచ్చి న లారీని ఢీకొనడం.. ఈ ప్రమాదం పాల నా వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు కొత్తేమీ కాదు. ఇప్పటివరకు చేవేళ్ల రహదారిపై చోటుచేసుకున్న ప్రమాదాల్లో 200 మంది మృతి చెందగా.. 600 మంది గాయాలపాలయ్యారు. అసలు ఆ రోడ్డుపై ఎందుకిలా ప్రమాదాలు జరుగుతున్నాయనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది.నిజానికి ఎన్ హెచ్ 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణం ప్రతిపాదన ఉంది. అయితే, ఈ రహదారికి ఇరు వైపులా చెట్లు ఎక్కువగా ఉండటంతో గ్రీన్ ట్రైబ్యునల్ అనుమతుల జాప్యంతో నిర్మాణాలకు బ్రేక్ పడుతోంది. హైదరాబా ద్- ఎన్‌హెచ్ 163 (చేవెళ్ల రోడ్డు)లో గత ఐదేళ్లలో మేజర్ యాక్సిడెంట్స్ చాలానే అయ్యాయి. ఇరుకైన రోడ్లు, షార్ప్ బెండ్స్, ఓవర్‌లోడ్ టిప్పర్లు, రాంగ్-సైడ్ డ్రైవింగ్ కారణంగా ప్రతి నెలా ఒకటి రెండు ఘోరాలు జరుగుతూనే వస్తున్నాయి.సోమవారం ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం కారణమైతే, గతేడాది డిసెంబర్ 2వ తేదీన ఆలూరు గేట్ దగ్గర వేగంగా వస్తున్న లారీ కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, పది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇలా 2018 నుంచి జరి గిన వివిధ ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 200 మందికి పైగా చనిపోయారు. ఆరు వందల మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. కర్నూలు బస్సు అగ్నిప్రమాదం వెనుక ప్రైవేటు రవాణా సంస్థల అక్రమ ధోరణి స్పష్టంగా ఉంది. అనుమతులు లేకుండా బస్సు రూపకల్పనను మార్చడం, అత్యంత మండే స్వభావం గల వస్తువులను తరలించడం అనేది చట్టపరంగా నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, నేరపూరితమై న చర్య. ప్రయాణికులకు భద్రత కల్పించే కనీస నిబంధనలను, అగ్ని నిరోధక ప్రమాణాలను విస్మరించినందుకు ఆ సంస్థలపై ఉక్కుపాదం మోపాలి. ఈ అక్రమాలకు పాల్పడే సంస్థలపై లైసెన్స్‌ల రద్దుతో పా టు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.చేవేళ్ల ఘటనలో ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పథకం తీసుకొచ్చిన ప్రభుత్వానిపై నిందను వేయలేం. ఎందుకంటే ప్రయాణికుల భద్రతను చూసుకోవాల్సింది ఆర్టీసీ సంస్థ. కొత్త బస్సులు కొనుగోలు చేశామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ ఆర్టీసీ మాత్రం రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో అదనంగా బస్సు సర్వీసులు పెంచడంలో మీనమేషా లు లెక్కిస్తున్నది. అయితే చేవేళ్ల ప్రమాదంలో బస్సు డ్రైవర్ తప్పు లేదని ఆర్టీసీ యాజమాన్యం

# ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలి

### అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, నవంబర్ 04 (శ్రీచక్ర): అన్న క్యాంటీన్ లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ సమీపములో ఉన్న అన్న క్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు.. అక్కడే భోజనం చేస్తున్న ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషా లతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా?? భోజనం రుచిగా ఉంటుందా?? సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుతారా?? అనే విషయాలను కలెక్టర్ వారిని ఆరా తీశారు?? భోజనం రుచిగా పెడుతున్నారని, సరిపోయినంత పెడుతున్నారని, క్యాంటీన్ శుభ్రంగా ఉంచుతున్నారని, ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని చాలా బాగుంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన ప్రజలకు సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? మధ్యాహ్నం భోజనం ఏ సమయానికి ఇక్కడికి వస్తుంది?? ప్రతి రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారు?? కర్రీ సరిపోతుందా?? సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# చిట్టేడు లో వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ...,

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మేరిగ మురళి కు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు...,





కోట నవంబర్ 4 (శ్రీ చక్ర): చిట్టేడు పంచాయతీ లో వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి చిట్టేడు,ఊనుగుంట పాలెం,మద్దాలి,కేశవరం గ్రామాలు నుండి వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొడవలూరి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజలు సంతోషంగా ఆరోగ్యం పట్ల విద్య పట్ల జీవించే వారిని గుర్తు చేశారు,తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యానికి ఆయన పరిపాల పెద్దపీట వేశారన్నారు.ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వంలో వైద్యం అనేది అందని ద్రాక్ష లాగా తయారయిందన్నారు.ప్రైవేటు పరం చేయడం అనేది స్వార్థపూరిత లాభా దాయకరమైనటువంటి వ్యాపారం లాంటిదన్నారు.అదేవిధంగా ఎమ్మెల్సీ మేరుగ మురళి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం విషయంలో ప్రభుత్వ కళాశాలలను పి 4 విధానంతో ప్రవేట్ పరం చేస్తున్నారు అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో ప్రభుత్వ కళాశాల ఉండాలి అని, తద్వారా వైద్యశాల ద్వారా మంచి వైద్యం,ఉద్యోగాలు కల్పించాలని సంకల్పించి తీసుకువస్తే,దానికి తూట్లుపొడుస్తూ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్న సందర్భంగా,ఎదుర్కొనేందుకే ఇంకోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని తెలియజేశారు. జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ అనే యాప్ ద్వారా నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళి,రాష్ట్ర కార్యదర్శి పడవలూరు ధనుంజయ రెడ్డి తో పాటు ఎంపీపీ దాసరి అంజమ్మ,జడ్పిటిసి దాసరి కోటయ్య,వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ రెడ్డి,పరంధాం రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి,సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి రాఘవ రెడ్డి,నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,పుట్టా నారాయణ,ఈగ రఘు రామయ్య, శివరామ నాయుడు,కోటారెడ్డి, నాగూర్ యాదవ్, వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ మంగమూరు సుబ్రహ్మణ్యం,ఎస్సీ సెల్ పాముల సురేంద్ర, కోట మండలం మైనారిటీ సెల్ ఎస్.కె రేష్మ,కేశవరం పంచాయతీ గోనుపల్లి.మస్తాన్, ఉలసా.కస్తూరయ్య యాదవ్, కర్లపూడి బుజ్జయ్య,కనుపూరు జగదీష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కాజులూరులో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు






కాజులూరు, నవంబర్ 4( శ్రీ చక్ర)కాజులూరు మండలంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను కాజూలూరు చెకుముకి కన్వీనర్ శీరం దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాజులూరు మండల విద్యాశాఖ అధికారి డేవిడ్ ,కాజులూరు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి , కాజులూరు కాంప్లెక్స్ సెక్రటరీ దుర్గారావు ,కాజులూరు ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి , జగన్నాదగిరి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఇతర ఉపాధ్యాయు బృందం హాజరయ్యారు . అలాగే మండలంలో ఉన్నప్రైవేట్ , ప్రభుత్వ ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థుల వరకు హాజరయ్యారు .మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల నుండి సీనియర్స్ విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ కాజులూరు విద్యార్థులు ప్రథమ స్థానంలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం ద్వితీయ స్థానంలోనూ, జిల్లా పరిషత్ హై స్కూల్ కుయ్యేరు తృతీయ స్థానంలోనూ నిలిచారు. అలాగే జూనియర్స్ విభాగం నుండి జడ్.పి.హెచ్.ఎస్ అయితపూడి ప్రథమ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ శీల ద్వితీయ స్థానంలోనూ, ఎంపీయుపిఎస్ చేదువాడ తృతీయ స్థానంలోనూ నిలిచాయి. అదే విధంగా ప్రైవేట్ స్కూల్ సీనియర్స్ విభాగం నుంచి శ్రీ నవోదయ విద్యానికేతన్ ప్రథమ స్థానంలోనూ, వింగ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానంలోనూ,వినాయక ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచాయి. జూనియర్స్ విభాగం నుండి శ్రీనవోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ స్థానంలోనూ, శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ స్థానంలోనూ, వింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచాయి.విజేతలకు మండల స్థాయి అధికారులు మెమొంటోస్ అండ్ సర్టిఫికెట్స్ అందించారు. అదేవిధంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపిక అయినందుకు గాను జిల్లా పరిషత్ హై స్కూల్ కాజులూరు(సీనియర్స్),జిల్లా పరిషత్ హైస్కూల్ అయితపూడి ( జూనియర్స్ )శ్రీ నవోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్( జూనియర్స్ &సీనియర్స్) విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు అందరిలోనూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్నారని ఈసందర్భంగా అభినందించారు.

# సిద్దవరం లో రైతులకు యూరియా కార్డులు పంపిణీ



కోట నవంబర్ 4 (శ్రీ చక్ర):కోట మండలంలోని సిద్దవరం పంచాయతీలోని వ్యవసాయ రైతులకు టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు రామలింగారెడ్డి,బీజేపీ నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి,టీడీపీ నాయకులు పిండి.వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో రైతులకు సచివాలయం కేంద్రం వద్ద యూరియా కార్డులు పంపిణీ చేశారు.అనంతరం సిద్దవరం సచివాలయం గ్రామ వ్యవసాయ అధికారి వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ మూడు రోజుల్లో వ్యవసాయ రైతులకు యూరియా కట్టలును అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దవరం సర్పంచ్ ఇంగిలాల.సుజాత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నవంబర్ 7న కోట గురుకులం లో దంత వైద్య శిబిరం..,



కోట నవంబర్ 4 (శ్రీచక్ర):కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన స్వర్గీయ ముప్పవరపు. వెంకటేశ్వరరావు ముప్పవరపు. ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం,ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణానికి చెందిన చాణుక్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు,సర్జన్‌ల సౌజన్యంతో ఏ.పీ.ఎస్.డబ్ల్యు. ఆర్.సాంఘిక సంక్షేమ గురుకులం,జూనియర్ కళాశాల కోట లోదంత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ శిబిరానికి డాక్టర్ వి.వేణుగోపాల్,డెంటల్ సర్జన్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బి.మోహన్ చంద్ర డెంటల్ సర్జన్ వారి ఆధ్వర్యంలో గురుకుల విద్యార్థులు,సిబ్బందికి దంత పరీక్షలు,దంత అవగాహన సదస్స ఉచిత మందుల పంపిణ నిర్వహించబడును.విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ కోరారు

# రామచంద్రపురం పట్టణంలో బిజెపి శ్రేణులు సమావేశం






రామచంద్రపురం నవంబర్ 4 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణం లో దునే శ్రీనివాస్ అధ్యక్షతన బిజెపి నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణ బిజెపి ఇంచార్జ్ గా నియమి తులైన బిజెపి సీనియర్ నాయకులు అవసరాల వెంకటరమణ మూర్తి ముఖ్య అతిథిగా రామచంద్రపురం మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పర్యవేక్షనుగా విచ్చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ ఇంచార్జ్ వెంకటరమణ మూర్తి కార్యకర్తలందరి చేత స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి, ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంటా స్వదేశీ స్టిక్కర్స్ బిజెపి శ్రేణులతో కలిసి వెళ్ళి అంటించారు. ఈ సమావేశంలో శక్తి కేంద్రాలు ,పోలింగ్ బూత్ కమిటీలు తదితర విషయాలను చర్చించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు, గంగవరం మండలం బిజెపి ఇంచార్జి రాఘవేంద్ర, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, మాధవభట్ల కృష్ణమూర్తి, గొర్రెల శ్రీను, కుప్పెల సూర్యనారాయణ, రాయుడు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, నవంబర్ 4(శ్రీచక్ర): కర్నూలు నగరంలోని కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద బుధవారం జరగనున్న కార్తీక దీపోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ సూచించారు. ఘాట్ ప్రాంగణంలో తగిన లైటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, తాగునీరు, పారిశుద్ధ్యం, గజ ఈతగాళ్లు వంటి భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ విషయాల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సుందరమైన వాతావరణంలో కార్తీక దీపోత్సవం నిర్వహించేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. అంతకన్నా ముందు కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కార్తీకదీపం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా దేవనగర్ వైపు వెళ్లే సీసీ రహదారి పనులను పరిశీలించిన కమిషనర్, రోడ్డు ఇరువైపులా గ్రీనరీ నాటాలని, ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ గిరిరాజ్, గంగాధర్, ఏఈ భాను, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మార్గాలను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల



డోన్, నవంబర్ 4 (శ్రీచక్ర): డోన్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై నిరంతరం దృష్టి సారిస్తున్న డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం బేతంచర్ల రోడ్డు నుంచి మాలిక్ బాబా గుడి వైపు మరియు పాతపేట ప్రాంతాలకు వెళ్లే రహదారి మార్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రహదారి పనుల పురోగతిని వివరంగా ఆరా తీశారు. రోడ్ల నిర్మాణ నాణ్యత, డ్రైనేజ్ సౌకర్యాలు, పక్కదారుల సమీకరణ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ రహదారి పూర్తి అయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుంది. రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రోజు నుంచే పనులను వేగవంతం చేస్తే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులను తక్షణమే పూర్తి చేయాలి," అని సూచించారు. అలాగే రోడ్డు పక్కన నీటి నిల్వలు, గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా మురుగు వ్యవస్థను బలపరచాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి అభివృద్ధి పనిని సమయానుసారం పూర్తి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ ఇమ్తియాజ్ బాషా,ఎస్సై నరేంద్ర,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, తాదిరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా

## ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి





కర్నూలు, నవంబర్ 04 (శ్రీచక్ర): ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి రోగులను ఆరా తీశారు. మంగళవారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా చిన్నపిల్లల వార్డు, ఆప్తమాలజీ (కంటి) ఓపి విభాగం, రేడియాలజీ విభాగం, అత్యవసర విభాగం, గైనిక్ వార్డు, ఫాలోఅప్ ఓపి విభాగాలను పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యసేవలు, భోజనం, పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రేడియాలజీ ఽ జనరల్ సర్జరీ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న పేషెంట్ బంధువులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా అవసరం ఉంటే వైద్యులను పిలిస్తే వెంటనే స్పందిస్తున్నారా? వార్డులో రోజుకి ఎన్ని సార్లు వైద్యులు సందర్శిస్తున్నారు? పేషెంట్ లను బాగానే చూసుకుంటున్నారా? టాయిలెట్ మెయింటెనెన్స్ ఎలా ఉంది? ఏమైనా పరీక్షలకు, మందులకు బయటికి రాసి పంపిస్తున్నారా?డబ్బులేమైనా అడుగుతున్నారా?? సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అని కలెక్టర్ పేషెంట్ బంధువులను ఆరా తీశారు? వైద్యులు ఏమైనా అవసరం ఉండి పిలవగానే వెంటనే స్పందిస్తున్నారని, వైద్యులు వార్డులో రోజుకి 3, 4 సార్లు వస్తుంటారని, టాయిలెట్ లు శుభ్రంగా ఉంటాయని, పరీక్షలకు, మందులకు బయటికి పంపడం లేదని పేషెంట్ బంధువులు కలెక్టర్ కు వివరించారు. అత్యవసర విభాగాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ప్రతి రోజు ఎంతమంది రోగులు అడ్మిట్ అవుతారని, ఏ ఏ జబ్బులతో అడ్మిట్ అవుతున్నారని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు? రోజూ 30 నుండి 40 మంది రోగులు వస్తున్నారని, అందులో రోడ్డు ప్రమాదాలు, కుక్క కాటు, పాము కాటు, జ్వరం, దగ్గు, ఆయాసం వంటి కేసులు అధికంగా ఉన్నాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కి వివరించారు. ఫాలోఅప్ ఓపి విభాగంను పరిశీలిస్తూ ఎన్ని ప్రసవాలు జరిగాయని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు ? అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగినట్టు కలెక్టర్ కు వైద్యులు వివరించారు. సిజేరియన్ ప్రసవాల శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు.. ఆప్తమాలజీ విభాగంలో నెలకు సగటుగా 32 నుండి 40 కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిలో ఎక్కువగా శుక్లాల ఆపరేషన్లు జరుగుతున్నట్టు వైద్యులు కలెక్టర్ కి వివరించారు. ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపీ, వార్డు లలో పేషంట్లతో మాట్లాడి వైద్య పరంగా వారికి అందజేస్తున్న సేవలు ఏ విధంగా ఉన్నాయి అని రోగుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు... వైద్యులు ఏ విధంగా వైద్య సర్వీసులు అందిస్తున్నారు? ప్రతిరోజు వార్డు కి ఎన్నిసార్లు వచ్చి పేషంట్ లను చెక్ చేస్తున్నారు?? మెడిసిన్ ఇక్కడే రాస్తున్నారా లేదంటే బయటికి పంపిస్తున్నారా ?? డబ్బులేమైనా అడుగుతున్నారా?? సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా ?? భోజనం రోజూ పెడుతున్నారా ??: భోజనం రుచిగా ఉంటుందా ?? భోజనం సరిపోతుందా ?? లేదా ?? టాయిలెట్ లు శుభ్రంగా ఉంటున్నాయా? లేదా? అనే విషయాల గురించి అడగడం జరిగిందని, దీనిపై రోగులు సానుకూలంగా స్పందించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు... అన్ని వార్డులలో ఉన్న పేషెంట్లను వైద్యులు బాగా చూసుకుంటున్నారని, ముఖ్యంగా గైనిక్ వార్డులో వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని వారు సంతృప్తి వ్యక్తం చెందడం జరిగిందన్నారు... వైద్యులు బాగా సేవలు అందజేస్తే ప్రజల బాగా ఆదరిస్తారని దీని ద్వారా అర్థమైందన్నారు.. టాయిలెట్లను, వార్డులు చాలా బాగా శుభ్రంగా ఉంచారని కలెక్టర్ తెలిపారు. నెలకు 11 వేల ఓపీ వస్తుందని, 1300 ఐపి కి ట్రాన్స్ఫర్ అవుతున్నారు అన్నారు.. అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగాయని సిజేరియన్ ప్రసవాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు..ఆప్తమాలజీ విభాగంలో కూడా ఆపరేషన్ లు బాగానే జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తహసిల్దార్ శేషఫణి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు..

# వసతి గృహాల్లో ఉన్న ప్రతి బాలికకు సరైన భద్రత, పోషకాహారం, మంచి విద్యను అందించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, నవంబర్ 04 (శ్రీచక్ర): వసతి గృహాల్లో ఉన్న ప్రతి బాలికకు సరైన భద్రత, పోషకాహారం, మంచి విద్య ను అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కోడుమూరు మండలం లోని సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం, వెనుకబడిన తరగతుల ప్రభుత్వ బాలికల వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహాల్లో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధన ఏ విధంగా చెబుతున్నారు?వారు చెప్పే పాఠాలు అర్థం అవుతున్నాయా?? భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా?భోజనం రుచిగా ఉంటుందా?యూనిఫాం ఇచ్చారా?అనే విషయాలను కలెక్టర్ కలెక్టర్ విద్యార్థులతో ఆరా తీశారు?? ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధిస్తున్నారని, భోజనం చాలా రుచిగా పెడుతున్నారని, యూనిఫాం లు ఇచ్చారని విద్యార్థులు కలెక్టర్ కి వివరించారు... విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదువుకొని వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారా ?? వారంలో ఎన్ని రోజులు చికెన్ , గుడ్డు పెడుతున్నారు?? పిల్లలు ఇష్టంగా ఏ స్నాక్స్ తింటారనే వివరాలను వంట గది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. మెనూ ప్రకారం చేసిన భోజనాన్ని కలెక్టర్ రుచి చేసి సంతృప్తి వ్యక్తం చేశారు... అనంతరం డైనింగ్, డార్మిటరీ లను తనిఖీ చేస్తున్న సమయంలో సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం వార్డెన్ పెచ్చులు ఊడిపోయాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు..మరమ్మతులకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. టాయిలెట్ లు మరింత శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ సిబ్బందిని ఆదేశించారు..వెనుకబడిన తరగతుల ప్రభుత్వ బాలికల వసతి గృహం వంట గదిని పరిశీలిస్తూ పిల్లలకు మెనూ ప్రకారమే భోజనం అందించాలన్నారు. ప్రతి రోజు వంట సరుకుల వివరాలు రికార్డు మెయింటైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో కోడుమూరు మండలం ఇంచార్జి ఎంపిడిఓ కృష్ణారెడ్డి, ఇంచార్జి తహసిల్దార్ కృష్ణ మూర్తి, సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం వార్డెన్ శిరీష, వెనుకబడిన తరగతుల ప్రభుత్వ బాలికల వసతి గృహం వార్డెన్ సాహిన తదితరులు పాల్గొన్నారు.

# భాగవత శ్రవణం మోక్షదాయకం

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే బ్రాహ్మణపల్లిలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



ఓర్వకల్, నవంబర్ 4(శ్రీచక్ర): భాగవత కథా శ్రవణం మోక్షదాయకమని, భాగతాన్ని సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే హయగ్రీవరూపంలో బ్రహ్మకు, బ్రహ్మ నారదుడికి, నారదుడు వ్యాసునికి, వ్యాసుడు శుకునికి, శుకుడు పరీక్షిత్తు మహారాజుకు, సూతుడు, శౌనకాది మహర్షులకు నుండి సమస్తమానవలోకానికి వచ్చినదని, భాగవతంలో విశ్వ విజ్ఞాన రహస్యాలన్నీ ఇందులో ఉన్నాయని, ఆంధ్రుల పుణ్యఫలం వలన భాగతం మనకు తెలుగు భాషలో లభించినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని వారు ప్రారంబించారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ భక్తుడి లక్షణాలు, భక్తిమార్గాన్ని గురించి వివరించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, గ్రామ పెద్దలు దుగ్గపూడి నాగిరెడ్డి, రాజశేఖర్ చౌదరి, ధర్మప్రచారమండలి సభ్యులు ఆరవీటి రమేశ్ శెట్టి, భజన మండలి అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపాలెం లో రైతులకు యూరియా అందజేత

కోట నవంబర్ 4 (శ్రీ చక్ర): కోట మండలంలోని కొత్తపాలెం పిఎసిఎస్ నందు ఏఎంసి చైర్మన్ మర్రి.ప్రమీల చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వాకాడు ఏ ఎమ్ సీ చైర్మన్మర్రి.ప్రమీల మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ డీలర్స్, సొసైటీ,రైతు సేవ కేంద్రాల నందు యూరియా నిల్వలు ఉన్నాయని, ఈ రబీ సీజన్ కు రైతులు ఎటువంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రవీంద్ర రెడ్డి,సొసైటీ సీఈఓ గోపి,టీడీపీ సీనియర్ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి,ఎంపీటీసీ నారాయణ,కోట ఎంపీటీసీ దారా.సురేష్ ,మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్,శ్రీ భూషణ్,రైతులు పాల్గొన్నారు.



# కోట తహసిల్దార్ కు అభినందనలు తెలిపిన గండవరం.సుష్మారెడ్డి





కోట నవంబర్ 4 (శ్రీ చక్ర): మొంతా తుఫాన్ కు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా అవార్డు అందుకున్న కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు కు తిన్నెలపూడి పంచాయతీ కి చెందిన టీడీపీ నాయకురాలు గండవరం. సుష్మారెడ్డి ఘనంగా సన్మానం చేసి శాలువాతో సత్కరించి బొకే ను అందజేశారు.ఈ సందర్భంగా గండవరం సుష్మారెడ్డి మాట్లాడుతూకోటమండలంలోమొంతాతుఫాను సందర్భంగా అధికారు లను,ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రభుత్వం స్పందించి మొంతా తుఫానుకు అవార్డును దక్కించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిన్నెలపూడి పంచాయతీ ప్రజలు ఉన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు ఎంపిక



మార్కాపురం నవంబర్ 4 శ్రీ చక్రమార్కాపురం కబడి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లోజిల్లా పరిషత్ బాలురఉన్నతపాఠశాల మార్కాపురం విద్యార్థులు ఆరుగురు రాష్ట్ర స్థాయికి ఎంపిక×ఒంగోలు లో డాక్టర్ ఆనంద్ మినీ స్టేడియం వేదికగా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అండర్ 14 బాలుర సెలక్షన్స్ నిర్వహించడం జరిగినది .ఇందులో జిల్లా పరిషత్ బాలురు విద్యార్థులు ఆరుగురు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది...ఎంపికైన విద్యార్థులు డేవిడ్, అభి, విష్ణువర్ధన్, నాగరాజు, జస్వంత్ నాయక్, మరియు భానుతేజ లను వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులుడి. శ్యామలదేవి..పి. దామోదర్ రెడ్డి ..కె. ఓబులేసు లనుపాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్రెడ్డి ..సీనియర్ ఉపాధ్యాయులు వై. సైమన్.. స్టాఫ్ ట్రెజరర్ జి. యల్. రమేష్ తదితర ఉపాధ్యాయులు.. సిబ్బంది మరియు మార్కాపురం పుర ప్రజలు అభినందించారు. ఎంపికైనటువంటి విద్యార్థులు ఈనెల 7.. 8.. 9 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు

## తిప్పాయపాలెం భూపతి పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మార్కాపురం నవంబర్ 4 శ్రీ చక్రమార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం మరియు భూపతి పల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలోపొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శనగ విత్తనాలను 25 శాతం రాయితీ పై పంపిణీ చేశారు. ప్రతీ రైతు శనగ విత్తనాలను విత్తే ముందు కిలో విత్తనానికి 10 గ్రాములు ట్రైకోడర్మా విరిడి లేదా 1.5 గ్రాముల విటావాక్స్ పౌడర్ తో విత్తనానికి పట్టించి విత్తాలాని సూచించారు. పై విధంగా చేయడం వలన ఎండు తెగులు ని నివారించవచ్చు. అదేవిధంగా మొంతా తుఫాను వలన ప్రత్తిపంట నష్ట పరిహార రైతుల జాబితా ను సామజిక ప్రదర్శన నిమిత్తము రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మిరప, ప్రత్తి మరియు కంది పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్వేత, రసూల్ పాల్గొన్నారు.రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## లుంజల మరియమ్మ మృతికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు జంకె వెంకటరెడ్డి.

కె.పిమార్కాపురం. నవంబర్ 4 శ్రీ చక్రమార్కాపురం మండలం కొండేపల్లి గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. గ్రామానికి గౌరవనీయురాలైన లుంజల మరియమ్మ (వయసు 70) అనారోగ్యంతో తుదిశ్వాస విడవడంతో గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ పెద్దకొండారెడ్డి లు వెంటనే కొండేపల్లికి చేరుకుని మరియమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ, మరియమ్మ సాదాసీదా జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. కుటుంబ సమేతంగా ఆమె చూపిన మానవతా విలువలు ఎల్లప్పుడూ స్మరణీయంగా నిలుస్తాయి, అని పేర్కొన్నారు. అనంతరం ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు ఆమె కుమారులు మాజీ ఎంపీపీ లుంజల మాలకొండయ్య, లుంజల శేఖర్ లుంజల అరుణ్ లను ఓదార్చారు.



## కాజులూరులో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం





కాజులూరు, నవంబర్ 4 (శ్రీచక్ర) బిజెపి రాష్ట్ర,జిల్లా పార్టీల ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం మండల బిజెపి శ్రేణులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి సలాది శేఖర్ విచ్చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ మనమందరం స్వదేశీ వస్తువులు వాడాలని తద్వారా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరం కూడా మనసులో సంకల్పం చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి సలాది శేఖర్ మాట్లాడితూ స్వదేశీ నినాదం కాదు, మన జీవన విధానం అని అందరూ గమనించి ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులే కొని భారతదేశాన్ని వికసితభారత్ 2047 కి తయారుచేద్దామని సంకల్పం చేసుకున్న నరేంద్ర మోడీకి సపోర్ట్ గా నిలుస్తారని అన్నారు .తర్వాత అందరితోటి ఆత్మనిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బిజెపి శ్రేణులతో కలిసి వెళ్ళి ఇంటింటికి స్వదేశీ స్టిక్కర్లు అతికించారు .కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ పై నుంచి పడి యువకుడు మృతి





జీలుగుమిల్లి నవంబర్ 4( శ్రీ చక్ర)ట్రాక్టర్ పై నుంచి కింద పడి యువకుడు మృతి చెందిన ఘటన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని సిరివారిగూడెం గ్రామం లో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోట్టా అఖిల్ (18) ట్రాక్టర్ పై జీలుగుమిల్లి పని మీద వచ్చి తిరిగి వెళ్తుండగా రహదారి పై ఉన్న మొద్దు ను ఎక్కించాడు. దింతో ట్రాక్టర్ అదుపుతప్పి యువకుడు ట్రాక్టర్ కింద వెనకాల చక్రం తలపై ఎక్కడం తో అతని తల కి తీవ్ర గాయం కావడం తో అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఎస్సై క్రాంతి కుమార్ ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు..

## వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలి



నక్కపల్లి, నవంబరు04(శ్రీ చక్ర):నక్కపల్లి మండలం వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులను పూర్తి స్థాయిలో స్థాయిలో ఆదుకో కుండా ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఈనెల పద్నాలుగు, పదిహేను తేదీ లలో శంఖుస్థాపన ఎలా చేస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్ ప్రశ్నించారు. మంగళవారం మూలపర్ర లో జరిగిన నిర్వాసితులుతో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన అందరికీ ప్యాకేజీ ఇవ్వాలని, వివాహ అయిన ఆడపిల్లలు కు భూ సేకరణ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీ మేరకు ప్యాకేజీ ఇవ్వాలి, మూలపర్ర, తుమ్మల పేట, తమ్మయ్యపేట గ్రామాలలో ఇళ్ళు కు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, నిర్వాసితులు అందరికీ ఆర్ కార్డు లు ఇవ్వాలని, వెంటనే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఎంత తొందరగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ కు భూములు అప్పగించాలని ఆత్రుత తప్ప భూములు, ఇళ్ళు కోల్పోయి సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టకపోవడం నిర్వాసితులను నిలువునా దగా చేయడమే అవుతుంది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం, పునర్నిర్మాణం పూర్తి స్థాయిలో పరిష్కారం చేయకుండా ఎటువంటి పనులు చేపట్టకోడదని తెలియజేస్తున్నా చట్టాన్ని ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు, చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్వాసితును మోసం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నిర్వాసితులను పూర్తి స్థాయిలో ఆదుకో కుండా ఎటువంటి పనులు చేపట్టి కూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంటమ్మ,భవానీ, కళావతి, లలితమ్మ, లక్ష్మి, ముసలమ్మ,అమ్మాజీ,రమణ, అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల పన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

కాకినాడ నవంబర్ 04కాకినాడ నగరంలోని ఖాళీ స్థలాలపై పన్ను వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ను ప్రారంభించినట్లు కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కె .శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన గైగులపాడు, కర్ణం గారి సెంటర్ పరిసర ప్రాంతాలను పర్యటించి, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి ఆదేశాల మేరకు "కాకినాడలో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను ఇప్పటికే గుర్తించాము. ఆయా యజమానులు నవంబర్ 25లోపు పన్నులు తప్పనిసరిగా చెల్లించాలి. ఆ గడువు నాటికి చెల్లించకపోతే, సంబంధిత స్థలాలను ప్రభుత్వానికి 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకుంటాం," అని హెచ్చరించారు. ప్రతి మంగళవారం, గురువారం నగరంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి పన్నులు వసూలు చేసే చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. అలాగే ఖాళీ స్థలాల పక్కన నివసిస్తున్న ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలని, తమ పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల యజమానుల వివరాలను తెలియజేయాలని డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసరావు కోరారు.



## ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం



మార్కాపురం నవంబర్ 4 శ్రీ చక్రమార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్న రాంబాబు కి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్న శివకృష్ణారెడ్డి మార్కాపురం టౌన్ వైయస్సార్సీపి అధ్యక్షుడు షేక్ సలీం గారు మార్కాపురం టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ రఫీ మార్కాపూర్ వైస్ ప్రెసిడెంట్ సోషల్ మీడియా షేక్ అయూబ్అలీ సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ అయూబ్ ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ ఆర్టిజన్ సెల్ కమిటీ షేక్ కరీముల్లా( గోల్డ్ ) మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య యాదవ్ సింగారెడ్డి శివప్రసాద్ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రికవరీ ఏజెంట్ ఆర్బిఐ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుడి.ఎస్.పి నాగరాజు వెల్లడి



మార్కాపురం డివిజన్ లోని రికవరీ ఏజెంట్లకు పోలీసులు ఇటీవల హెచ్చరికలు జారీ చేసిన విషయం తాజా వార్తల్లో వచ్చిందని, ఆర్బిఐనిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ాఖ ఆదేశాలకు అనుగుణంగా బీఎస్పీ నాగరాజు వెల్లడించారు. పోలీస్ ఆదేశాల వివరాలురికవరీ ఏజెంట్లు ఆర్బిఐ నిబంధనలను తప్పకుండా పాటించాలి. రుణ వసూళ్ల సమయంలో ఖాతాదారులను భౌతికంగా లేదా మౌఖికంగా బెదిరించడం, వేధించడం, ఎవరిదైనా గోప్యత లం ఘించడం వంటి చర్యలు తీసుకునే ఏజెంట్లపై చట్టపరమైన చర్యలు చేపడతామని పోలీసు శాఖ హెచ్చరిక చేసింది. ఖీఃఎ రూల్స్ వివరాలురికవరీ ఏజెంట్లు ఉదయం 8 గంటల ముందు, సాయంత్రం 7 గంటల తరువాత కాల్ చేయడం నిషిద్ధం. రుణ వసూలు సమయంలో శిక్షణ పొందిన వ్యక్తులు మాత్రమే మెచ్చుకోగలిగే తీరు పాటించాలి. ఎవ్వరిపైనైనా బెదిరింపులు, వేధింపులు, అసభ్యంగా ప్రవర్తించడం ఖీఃఎ కఠిన నిబంధనలకు విరుద్ధం. పోలీసుల హెచ్చరికల్లో ముఖ్యాంశాలుఖీఃఎ నిబంధనలు అమలు చేయని ఏజెంట్లు, బ్యాంకులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు ఆదేశించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. రుణ గ్రహీతలను లైంగికంగా, శారీరకంగా బెదిరించడం ద్వారా వసూలు చేయడానికి ప్రయత్నించే ఏజెంట్లను నిరోధించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## వైభవంగాదాల్వటం శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయ జీర్ణోదరణ కార్యక్రమం

### సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం

హిందూపురం నవంబర్04 హిందూపురం సరిహద్దులో ఉన్న కర్ణాటక ప్రాంతంలోనిదాల్వాటం లో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ జీర్ణోద్ధార జీర్ణోద్ధారణ, కుంబాభిషేక కార్యక్రమం వైభవంగా జరిగింది,ఎంతో చారిత్రక చరిత్ర గల పురాణతమైన ఆలయాన్ని దాతల సహకారంతో నూతనంగా చూడముచ్చటగానిర్మిం చారు, ఆశేష భక్తుల నడుమ వేద మంత్రాలతో మూడు రోజులపాటు దేవాలయ జీర్ణోదరణ, కుంబాభిషేక కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది, వేదమంత్రాలతోగణపతిపూజా సుబ్రమణ్యపూజ,గంగపూజ,కలశ స్థాపన,నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు,పూర్ణాహుతి కార్యక్రమం [illegible] శ్రీ లక్ష్మినరసింహస్వామి సమేత లక్ష్మీదేవి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తుల పాల్గొని ఆలయ జీర్ణోద రణ కార్యక్రమం తిలకించి స్వామివారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు, భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు,కర్ణాటక ప్రాంతంలోని దాల్వాటం శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయం జీర్ణోద్ధారణ కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు హిందూపురం డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరీ ట్రస్ట్ చైర్మన్ బి.నవీన్ నిచ్చల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# డైవర్షన్ పాలిటిక్స్...

విజయవాడ, నవంబర్ 4, ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీ నుంచి వస్తున్న కారణాలు.. కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకు అంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలిచింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది. కానీ తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వెనుకబడిపోయిందని.. అందుకే జోగి రమేష్ అరెస్టు జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.విపత్తులతో పాటు ప్రమాదాలు చెప్పి రావు. అవి సహజం కూడా. అయితే ఇప్పుడు ఈ రెండు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమయిందని.. అందుకే కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం విశేషం. అధినేత జగన్మోహన్ రెడ్డి తుఫాను బాధితులను పరామర్శించలేదు. అంతెందుకు ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటాలు, ఆందోళనలు చేసిన సమయంలో అరెస్టు చేసి ఉంటే దానిని డైవర్షన్ పాలిటిక్స్ అంటారు. కానీ విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చక్కగానే పనిచేస్తుంది. ఇటువంటి సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్రభుత్వానికి అవసరమా? అన్నది ప్రశ్న. కానీ ఇప్పుడు వైసీపీ లేనిపోని అంశాలపై పోరాడుతుందే తప్ప.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయడం లేదన్నది హైలెట్ అవుతోంది.

# మారనున్న పులికాట్ సరస్సు

తిరుపతి, నవంబర్ 4, (న్యూస్ పల్స్)తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సును ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. వేల కిలోమీటర్ల ప్రయాణించి వచ్చే సైబీరియన్ ఫ్లెమింగో పక్షులకు.. ఇది శాశ్వత నివాసంగా మారడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు దశ మారనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ సరస్సు ఉప్పునీటికే కాకుండా.. వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చే సైబీరియన్ పక్షులకు చాలా ఫేమస్. ఏటా శీతకాలంలో పులికాట్ సరస్సుకు విదేశీ అతిథులు ఫ్లెమింగో పక్షులు రాకమొదలైంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మూడు రోజుల పాటు ఫ్లెమింగో ఫెస్టివల్ జరగనుంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నారు. అయితే ఈ ఫ్లెమింగో పక్షులు కేవలం శీతకాలంలోనే కాదు.. ఇకపై ఏడాదంతా పక్షి ప్రేమికులకు కనువిందు చేయనున్నాయి. ఈ మేరకు పులికాట్ సరస్సును వాటికి శాశ్వత నివాసంగా మల్చడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తామన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.పులికాట్ సరస్సుకు శీతకాలం అతిథుల రాక మొదలైందని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న ఫ్లెమింగోలు మనందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు పులికాట్ పరిసరాల్లో ఈ ఫ్లెమింగో పక్షులు ఉంటాయని.. అందుకే ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి 7-8 లక్షల మంది పక్షి ప్రేమికులు రానున్నట్లు తెలిపారు. ఇది ఫ్లెమింగోలతో ప్రజలకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని పవన్ పేర్కొన్నారు.అందరూ ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఈ ఫ్లెమింగోలు.. జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు.. మన ఆతిథ్యం నచ్చిందో ఏమో, ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయి. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా.. ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నాం. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా.. ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫొటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం" అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.ఇటీవల మొంథా తుఫాన్ ఎంత విధ్వంసం సృష్టించిందో తెలిసిందే. అయితే ఈ తుఫాన్ ప్రారంభానికి ముందే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా.. అటవీ శాఖ ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు.

# మళ్లీ వేడెక్కిన రాజకీయాలు

విజయవాడ, నవంబర్ 4, వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ ససూచించినట్లు పోలీసుల విచారణలో జనార్ధనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్ధన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్ధనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. నాడు చంద్రబాబు నివాసం పై దాడికి వెళ్లినందుకు కక్ష కట్టి జోగి పై ఈ కేసును బనాయించారని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియాలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. జోగి రమేష్ కూడా కొన్ని రోజుల నుంచి తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి, ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన కనకదుర్గ గుడిలోనూ ప్రమాణం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద జోగి రమేష్ అరెస్ట్ తో రాజకీయ రగడ మాత్రం మొదలయింది.

# అప్పులతో సాగేదెలా...

విజయవాడ, నవంబర్ 4, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్ధతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

# విశాఖపట్నంలో తెల్లవారుజామున భూప్రకంపనలు

### భయాందోళనకు గురైన స్థానికులు

విశాఖపట్నం, మంగళవారం తెల్లవారుజామున 4.24 నిమిషాలకు విశాఖపట్నం నగరాన్ని స్వల్ప భూకంపం వణికించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొంతమంది నివాస ప్రాంతాల వారు భూకంపం అనిపించడంతో ఇళ్ల బయటకు పరుగులు తీశారు. ముఖ్యంగా మురళీనగర్, గాజువాక, మాధురవాడ, ఎంవిపి కాలనీ, గోపాలపట్నం ప్రాంతాల్లో తేలికపాటి వణుకులు నమోదయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్పై 3.0 చుట్టుపక్కలగా నమోదై ఉండవచ్చని భూకంపశాఖ అంచనా వేస్తోంది. అధికారిక ధృవీకరణ కోసం నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఔఆూ) పరిశీలన ప్రారంభించింది.భూకంపం తక్కువ తీవ్రతతోనే ఉన్నప్పటికీ, ప్రజల్లో ఒకింత ఆందోళన నెలకొంది. , కొందరు భయంతో ఇళ్ల బయటే రాత్రి గడిపినట్లు సమాచారం.ప్రస్తుతం ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వివరాలు లేవని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, జాగ్రత్త చర్యలుగా ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కర్నూలుకు క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్...

కర్నూలు, నవంబర్ 4, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. క్లీన్ ఎనర్జీ (శుద్ధ ఇంధనం) రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగంలో ఏపీని హబ్‌గా మార్చాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కీలక అడుగు పడింది. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఇఅ) రూ. 7,500 కోట్ల నిధులను మంజూరు చేసింది. రూ.9,9010 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తి.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్ఈసీ 7500 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఒక ప్రైవేట్ రంగ ప్రాజెక్టుకు ఆర్ఈసీ ఈ స్థాయిలో నిధులు ఇవ్వడం ఇదే తొలిసారని అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ ప్రాజెక్టును బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ప్రారంభించిన ఎవ్రెన్ సంస్థ చేపట్టనుంది. మరోవైపు ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల లండన్‌లో పర్యటించారు. ఆగస్టు నెలలో లండన్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీతోనారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. మరోవైపు బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రపంచంలోని అతిపెద్ద ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్లలో ఒకటి. బ్రూక్ ఫీల్డ్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 46 ఉచి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ, 200 ఉచి పైప్‌లైన్ సామర్థ్యం కలిగి ఉంది.మరోవైపు కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది. అలాగే కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

# వైసీపీకి దూరంగా మేకపాటి

నెల్లూరు, నవంబర్ 4,జగన్మోహన్ రెడ్డికి మరో సీనియర్ షాక్ ఇవ్వబోతున్నారా? పార్టీకి గుడ్ బై చెబుతారా? పార్టీలో పరిస్థితులపై మనస్థాపంతో ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నెల్లూరు జిల్లా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2024 ఎన్నికల కు ముందు చాలామంది సీనియర్లు పార్టీని వీడారు. ఎన్నికల అనంతరం అదే జిల్లాకు చెందిన వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి నెల్లూరులో పరిస్థితి మరింత తీసికట్టు గా మారింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని అనుభవించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ జాడలేకుండా పోయింది. కాకాని గోవర్ధన్ రెడ్డి ఉన్న పరిస్థితుల్లో ఏమంత ఆశాజనకం కనిపించడం లేదు. ఇటువంటి తరుణంలో సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈరోజు సంచలన వ్యాఖ్యలు చేశారు.వైయస్సార్ కుటుంబానికి అత్యంత విధేయుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి . అటు తర్వాత జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారు కూడా. ఎంపీగా కూడా ఆయనకు అవకాశం దక్కింది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా మెలిగారు.. ఎంతో 2019లో గెలిచిన మేకపాటి గౌతం రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఐటీతో పాటు పరిశ్రమల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. గౌతమ్ రెడ్డి ఆ శాఖలో తనదైన మార్క్ చూపించారు. కానీ అకాల మరణంతో మేకపాటి కుటుంబంలో విషాదం అలముకుంది. మేకపాటి రెండో కుమారుడు ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో గెలిచారు. కానీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో రెండు చోట్ల మేకపాటి కుటుంబానికి అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే రెండింట ఆ కుటుంబ సభ్యులకు అపజయం ఎదురయింది. అయితే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతో మేకపాటి రాజమోహన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకానొక సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని కూడా టాక్ నడిచింది. కానీ ఇన్నాళ్లకు ఆయన నోటి నుంచి అసంతృప్తి మాటలు రావడం హాట్ టాపిక్ అవుతోంది.తాజాగా మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు రాజమోహన్ రెడ్డి. జగన్ చుట్టూ భజన పరులు ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదనతో అన్నారు. జగన్ చుట్టూ కోటరీ ఉందన్నట్టు మాట్లాడారు. జగన్ సైతం భజన పరులకే నమ్ముతున్నారని అభిప్రాయంతో మాట్లాడారు.

# జిల్లా ఎస్పీ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

ఏలూరుఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పోలవరం నూజివీడు సబ్ డివిజన్లకు చెందిన పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పోలవరం నూజివీడు సబ్ డివిజన్లకు చెందిన పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో కేక్ కట్ చేయించారు.ఏలూరు డీఎస్పీ శ్రావణకుమార్, నూజివీడు డీఎస్పీ ప్రసాద్రావు, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐలు సుబ్బారావు అశోక్ కుమార్ ,కోటేశ్వరరావు, సత్యనారాయణ, మల్లేశ్వరరావు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# 5వ తేది ఉదయం నుంచి.శరణుభవ వంశోద్ధర(కి) క పూజ

**5వేలమంది పౌర్ణమి పూజకు రాక**

**ఎండోమెంట్, పోలీస్ ప్రత్యేక నిఘా**

**కాశీ బుగ్గ సంఘటనతో అలెర్ పెద్ద ఎత్తున సేవకులు రాకపోత్**

**ఇండియా నుంచి వడి బియ్యం పూజ కు మహిళలు రాక**

నంద్యాల , నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని కొత్తూరు సుబ్రమణ్యం స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ పెద్దలు కంపమళ్ళ నాగ పుల్లయ్యశర్మ,వీరయ్య శర్మ ఆధ్వర్యంలో వడి బియ్యం పూజను,సంతానం లేని మహిళల లకు నిర్వహిస్తున్నారు పెద్ద సంఖ్యలో మహిళలు వస్తుండడంతో చిన్న అవాంఛనీయ సంఘటన చోటు చేసుకునే అవకాశం లేకుండా ఆలయ ఈవో రామకృష్ణ, ప్రధాన పుజారి సుబ్బ సత్యనారాయణ శర్మ , పాణ్యం పోలీసులు కలసి చిన్న అవాంఛనీయ సంఘటన కు అవకాశం లేకుండ చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు ఆలయంలోకి వచ్చిన దగ్గర నుండి బయటకు వెళ్లే వరకు ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు కల్పించినట్టు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు

# భార్యను హతమార్చిన భర్త

యానాం, స్థానిక బల్లవారి వీధిలో ఓ ఇంట్లో అద్దెకుంటున్న భార్య పెమ్మాడి దీనా(26)ను భర్త పెమ్మాడి నాని హత్య చేసాడు. దంపతులు గుత్తెనదీవికి చెందిన వీరు గత నాలుగు నెలలగా బల్లవారి వీధిలో అద్దెకు దిగారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు నడుస్తోంది. దీనా వంటిపై తీవ్ర గాయాలను పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ భద్రపరచారు. భర్త నాని పరారీలో వున్నాడు. యానాం




# వన్డే ప్రపంచకప్ విజయంతో పెరిగిన మహిళా క్రికెటర్ల క్రేజ్.. 100% పెరిగిన జెమిమా బ్రాండ్ వాల్యూ







వన్డే ప్రపంచకప్‌లో తడబాటు నుంచి గొప్పగా పుంజుకొన్న భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే విజయంతో మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు మైదానంలో సర్వశక్తులు ఒడ్డిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. ఎట్టకేలకు వన్డే వరల్డ్ కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్ల క్రేజ్ అమాంతం పెరిగింది. జెమిమా రోడ్రిగ్స్ స్మృతి మంధాన హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, షఫాలి వర్మ సహా పలువురి సోషల్ మీడియా ఖాతాల్లో ఫాలోవర్ల సంఖ్య రెట్టింపైంది.అంతేకాదు, వారి బ్రాండ్ వాల్యూ కూడా అమాంతం పెరిగింది. మహిళా క్రికెటర్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్ఫీజులు 25 శాతం నుంచి 100 శాతానికి పెరిగాయి. కొత్త ఎండార్స్‌మెంట్లే కాకుండా.. పాత వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఫీజులు 25 నుంచి 30 శాతం వరకూ పెరిగినట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన జెమిమా రోడ్రిగ్స్ బ్రాండ్ వాల్యూ 100 శాతం పెరిగినట్లు సమాచారం. జెమిమా బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఫీజుగా ఇప్పటి వరకూ రూ.75 లక్షల వరకూ తీసుకుంటుండగా.. దాని విలువ ఇప్పుడు రూ.1.5 కోట్లకు చేరింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అనంతరం దాదాపు 10 నుంచి 12 బ్రాండ్లు తమను సంప్రదించినట్లు జేఎస్‌డబ్ల్యూ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కరణ్ యాదవ్ తెలిపారు.ఇక దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఇప్పటికే రెక్సోనా డియోడ్రెంట్, నైక్, హ్యుందయ్, హెర్బాలైఫ్, ఎస్బీఐ, గల్ఫ్ ఆయిల్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి దాదాపు 16 బ్రాండ్‌లకు ప్రచారకర్తగా ఉన్నారు. ఒక్కో బ్రాండ్‌కు ఆమె రూ.1.5-2 కోట్ల వరకూ సంపాదిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి

# శభాష్ హర్మన్.. మేం చేయంది మీరు చేసి చూపించారు: అశ్విన్

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో విజేతగా నిలిచిన భారత జట్టుపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్ సాధించిన అన్ని ప్రపంచకప్‌ల కంటే ఈ విజయం ఎంతో గొప్పదని కొనియాడాడు. ముఖ్యంగా ప్రపంచకప్ టైటిల్‌ను మాజీ క్రికెటర్లు అయిన మిథాలీ రాజ్, జులాన్ గోస్వామికి అందించడాన్ని అశ్విన్ ప్రత్యేకంగా అభినందించాడు.ఆదివారం నవీ ముంబై వేదికగా జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్ 52 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో ఎన్నో దశాబ్దాల నిరీక్షణకు హర్మన్‌సేన తెరదించింది. 2005, 2017 ప్రపంచకప్ ఫైనల్లో ఆఖరి మెట్టుపై ఓడినా.. ఈ సారి ఎలాంటి తప్పిదం చేయకుండా తొలి టైటిల్‌ను ముద్దాడింది.ప్రపంచకప్ అందుకున్న భారత మహిళా క్రికెటర్లు.. నేరుగా వెళ్లి మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తో పాటు జులాన్ గోస్వామి, అంజుమ్ చోప్రాలకు అందించారు. మీ స్ఫూర్తితోనే ప్రపంచకప్ సాధించామని చెబుతూ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు కూడా



ఫిదా అయ్యారు. తాజాగా మహిళల ప్రపంచకప్ విజయంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్ వారిపై ప్రశంసల జల్లు కురిపించాడు.'భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను తీసుకెళ్లి మిథాలీ రాజ్ చేతిలో పెట్టింది. ఈ విషయంలో నేను హర్మన్ సేనను అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతుంటాం. ఆ వ్యక్తి అలా చేశాడు.. ఇలా చేశాడని గొప్పగా చెబుతాం. కానీ మాజీ ఆటగాళ్లకు క్రెడిట్ ఇవ్వడాన్ని నేను అయితే చూడలేదు. మా తరం బాగుంది. మీ తరం టీమ్ అంత గొప్పగా లేదనే చర్చలే ఎక్కువగా జరుగుతుంటాయి.అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్‌కు టీమిండియా ట్రోఫీ అందించింది. దీంతో వారు కూడా భావోద్వేగానికి, ఆనందానికి లోనయ్యారు. అలా వారికి ట్రోఫీ ఇవ్వడం బాగుంది. భారత మహిళల జట్టుకు ఈ విజయం ఒక్క రోజులో వచ్చింది కాదు. ఇది 25 ఏళ్ల శ్రమకు ఫలితం. భారత మహిళల విజయం గతంలో సాధించిన ప్రపంచకప్ విజయాల కంటే గొప్పది. ఎందుకంటే ప్రస్తుతం మహిళల జట్టు విజయంతో ఎంతో మంది బాలికలు..క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోనున్నారు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# శభాష్ హర్మన్.. మేం చేయంది మీరు చేసి చూపించారు: అశ్విన్

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో విజేతగా నిలిచిన భారత జట్టుపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్ సాధించిన అన్ని ప్రపంచకప్‌ల కంటే ఈ విజయం ఎంతో గొప్పదని కొనియాడాడు. ముఖ్యంగా ప్రపంచకప్ టైటిల్‌ను మాజీ క్రికెటర్లు అయిన మిథాలీ రాజ్, జులాన్ గోస్వామికి అందించడాన్ని అశ్విన్ ప్రత్యేకంగా అభినందించాడు.ఆదివారం నవీ ముంబై వేదికగా జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్ 52 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో ఎన్నో దశాబ్దాల నిరీక్షణకు హర్మన్‌సేన తెరదించింది. 2005, 2017 ప్రపంచకప్ ఫైనల్లో ఆఖరి మెట్టుపై ఓడినా.. ఈ సారి ఎలాంటి తప్పిదం చేయకుండా తొలి టైటిల్‌ను ముద్దాడింది.ప్రపంచకప్ అందుకున్న భారత మహిళా క్రికెటర్లు.. నేరుగా వెళ్లి మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తో పాటు జులాన్ గోస్వామి, అంజుమ్ చోప్రాలకు అందించారు. మీ స్ఫూర్తితోనే ప్రపంచకప్ సాధించామని చెబుతూ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు కూడా ఫిదా అయ్యారు. తాజాగా మహిళల



ప్రపంచకప్ విజయంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్ వారిపై ప్రశంసల జల్లు కురిపించాడు.'భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను తీసుకెళ్లి మిథాలీ రాజ్ చేతిలో పెట్టింది. ఈ విషయంలో నేను హర్మన్ సేనను అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతుంటాం. ఆ వ్యక్తి అలా చేశాడు.. ఇలా చేశాడని గొప్పగా చెబుతాం. కానీ మాజీ ఆటగాళ్లకు క్రెడిట్ ఇవ్వడాన్ని నేను అయితే చూడలేదు. మా తరం బాగుంది. మీ తరం టీమ్ అంత గొప్పగా లేదనే చర్చలే ఎక్కువగా జరుగుతుంటాయి.

# వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్ బృందాన్ని రేపు సత్కరించనున్న ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: వన్డే వరల్డ్‌కప్‌ను ఇండియన్ మహిళ జట్టు గెలిచిన విషయం తెలిసిందే. అయితే భారతీయ మహిళా జట్టును ప్రధాని మోదీ బుధవారం సత్కరించనున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని బృందం.. ముంబై నుంచి ఢిల్లీకి ఇవాళ పయనమైంది. ప్రధాని మోదీ ఆఫీసు నుంచి సోమవారం ఆలస్యంగా ఇన్విటేషన్ అందినట్లు తెలుస్తోంది. గతంలో మెన్స్ జట్టుకు సన్మానం జరిగిన తీరులో ఈ వేడుకను నిర్వహించనున్నారు. బార్బడోస్‌లో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో రోహిత్ శర్మ సేన జగజ్జేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రధాని మోదీని కలిసిన తర్వాత భారత జట్టు ముంబైలోని మెరైన్ డ్రైవ్ మార్గంలో విక్టరీ పరేడ్ నిర్వహించారు. వరల్డ్‌కప్ గెలిచిన భారత మహిళల జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. మహిళా బృందానికి 51 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది.

# వుమెన్స్ వరల్డ్ కప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ జట్టును ప్రకటించిన ఐసీసీ.. టీమిండియా నుంచి ముగ్గురికి ఛాన్స్..!



ప్రపంచకప్ విజేత భారత జట్టులోని ముగ్గురు క్రికెటర్లు స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ ఐసీసీ వుమెన్స్ వన్డే ప్రపంచకప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ ముగ్గురు ప్లేయర్లు భారత్ సాధించిన చారిత్రాత్మక విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆదివారం జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ప్రొటీస్ జట్టును ఓడించి భారత్ ప్రపంచకప్ టైటిల్‌ను సాధించింది. అయితే, టోర్నీలో నిలకడగా రాణించిన ప్రతీకా రావల్‌కు మాత్రం జట్టులో ఐసీసీ చోటు ఇవ్వలేదు. అయితే, సెమీఫైనల్‌కు ముందు గాయం కారణంగా టోర్నీ నుంచి ప్రతీకాను తప్పించిన విషయం తెలిసిందే. అలాగే, రన్నరప్ దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా నుంచి ముగ్గురు ప్లేయర్లకు ఐసీసీ జట్టులో చోటు దక్కింది.వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా ఓపెనర్ స్మృతి మంధాన 54.25 సగటుతో 434 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. న్యూజిలాండ్‌పై 109 పరుగులు చేసింది. ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. జెమిమా రోడ్రిగ్స్ 58.40 సగటుతో 292 పరుగులు చేసింది. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అత్యుత్తమ ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. 127 పరుగులు అజేయంగా నిలిచి.. టీమిండియా ఫైనల్ చేరడంలో కీలకపాత్ర పోషించింది. న్యూజిలాండ్‌పై ఆమె అజేయంగా 76 పరుగులు, ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై 24 పరుగులతో రాణించింది. ఇక దీప్తిశర్మ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికైంది. బ్యాట్‌తో 215 పరుగులు చేయడంతో పాటు బంతితోనూ రాణించి 22 వికెట్లు పడగొట్టింది. ఫైనల్‌లో 39 పరుగులు ఇచ్చి ఐదు వికెట్ల పడగొట్టింది. అంతే కాకుండా 58 పరుగులు చేసింది. దీప్తి అద్భుత ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను భారత జట్టు కట్టడి చేయగలిగింది. దక్షిణాఫ్రికా నుంచి లారా వోల్వార్డ్ (కెప్టెన్), మారిజాన్ కాప్, నాడిన్ డి క్లెర్క్ చోటు దక్కించుకున్నారు. వోల్వార్డ్ టర్నీలో 71.37 సగటుతో 571 పరుగుల చేసింది. వుమెన్స్ వరల్డ్ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక పరుగుల రికార్డులను బ్రేక్ చేసింది.

ఐసీసీ ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్ టీం ఆఫ్ ది టోర్నమెంట్ జట్టు

స్మృతి మంధాన (భారత్)
వోల్వార్డ్ (కెప్టెన్-దక్షిణాఫ్రికా)
జెమిమా రోడ్రిగ్స్ (భారత్)
మారిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా)
ఆష్లీ గార్డ్నర్ (ఆస్ట్రేలియా)
దీప్తి శర్మ (భారత్)
అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా)
నాడిన్ డి క్లర్క్ (దక్షిణాఫ్రికా)
సిద్రా నవాజ్ (వికెట్ కీపర్-పాకిస్తాన్)
అలానా కింగ్ (ఆస్ట్రేలియా)
సోఫీ ఎక్లెస్టోన్ (ఇంగ్లాండ్)
12వ ప్లేయర్ : నాట్ స్కైవర్ బ్రంట్ (ఇంగ్లండ్)

# రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌కు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ.. కెప్టెన్‌గా జితేష్ శర్మ..!

త్వరలో ప్రారంభం కానున్న రైజింగ్ స్టార్స్ ఆసియా కప్-2025 కోసం ఇండియా ఏ జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. జితేశ్ శర్మ కెప్టెన్‌గా నియమించగా.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశి, ఐపీఎల్ స్టార్ ప్రియాంష్ ఆర్యలకు జట్టులో చోటు కల్పించింది. ఈ టోర్నీ నవంబర్ 14 నుంచి 23 వరకు ఖతార్‌లోని దోహాలో జరుగనున్నది. భారత జట్టు గ్రూప్-బీ ఉంది. ఇందులో ఒమన్, యూఏఈ, పాక్ జట్లు.. ఇక గ్రూప్ ఏలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ జట్లు ఉన్నాయి.ప్రస్తుతం ఆస్ట్రేలియాలో భారత జట్టుతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతున్న జితేష్ శర్మ ఆసియా కప్‌లో ఇండియా-ఏ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఈ ఏడాది ఐపీఎల్ టైటిల్‌ను నెగ్గిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) జట్టులో సభ్యుడు. ఇటీవల జితేష్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడవ టీ20లో అజేయంగా 22 పరుగులతో భారత్‌ను విజయపథంలో నడిపించాడు. అతని అనుభవం, నాయకత్వం యువ ఆటగాళ్లకు ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు.14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఈ టోర్నమెంట్‌లో అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున చారిత్రాత్మక 101 పరుగుల ఇన్నింగ్స్‌తో టీ20 క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న ఆటగాడిగా నిలిచాడు. ఇటీవల ఆస్ట్రేలియా-ఏతో జరిగిన అండర్-19 టెస్ట్‌లో కూడా సెంచరీ నమోదు చేశాడు. పంజాబ్ కింగ్స్ తరఫున అద్భుతంగా రాణించిన ప్రియాంష్ ఆర్య, సెప్టెంబర్‌లో ఇండియా-ఏ, ఆస్ట్రేలియా-ఏతో మధ్య జరిగిన అనధికారిక వన్డేలో కూడా సెంచరీ సాధించాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో చోటు దక్కింది.ఈ టోర్నమెంట్‌ను గతంలో ఇండియా ఎమర్జింగ్ కప్‌గా పిలుస్తుండేవారు. ఇది ప్రధానంగా అండర్-23 టోర్నమెంట్. దీన్ని ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌గా పిలుస్తారు. కానీ, ప్రస్తుతం భారత్ సహా అనేక దేశాలు ప్రతిభ, అనుభవ సమతుల్యతను కొనసాగించేందుకు యువ, సీనియర్ ఆటగాళ్లకు జట్టులో చోటు కల్పిస్తున్నాయి. ఈ టోరనీలో ఆరు ఎడిషన్స్ జరిగాయి. గత ఆరు ఎడిషన్స్‌లో భారత్ 2013లో తొలి ఎడిషన్‌లో ఒకసారి మాత్రమే టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్‌లో భారత జట్టు పాకిస్తాన్‌ను ఓడించింది. 2017, 2018లో శ్రీలంక టైటిల్ గెలుచుకోగా.. పాకిస్థాన్ 2019, 2023లో టైటిల్‌ను సాధించాయి. 2024లో ఆఫ్ఘనిస్థాన్ టైటిల్ గెలుచుకుంది.భారత జట్టు : జితేష్ శర్మ (కెప్టెన్-వికెట్ కీపర్), నమన్ ధీర్ (వైస్ కెప్టెన్), ప్రియాంష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, నేహాల్ వధేరా, సూర్యాంశ్ షెడ్గే, రమణదీప్ సింగ్, హర్ష్ దూబే, యశ్ ఠాకూర్, గుర్జాప్‌నీత్ సింగ్, విజయ్ కుమార్ వైషాక్, యుధ్వీర్ సింగ్ చరక్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), సుయాశ్ శర్మ, అశుతోష్ శర్మ.




# షుగరు ఉన్నవారికి ఇడ్లీ, దోసెల్లో ఏది మంచింది..ఎలా తీసుకోవాలి..!?





ఇడ్లీ – దోసె.. ఈ రెండు ప్రతీ ఇంటి నిత్యం ఉండే అల్పాహారాలు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కువగా ఈ టిఫిన్లే ఎక్కువగా కనిపిస్తాయి. అయితే.. ఈ రెండు షుగరు బాధితులు తీసుకోవచ్చా. రెగ్యులర్ గా తీసుకోవటం ద్వారా రక్తంలో గ్లూకోజు స్థాయిని పెంచుతాయా అనే సందేహాలు ఉన్నాయి. అయితే, ఇడ్లీ – దోసె ఈ రెండింటిలో షుగరు బాధితులకు ఏది మంచింది.. వైద్యులు అసలు ఈ రెండు అల్పాహారాలను షుగరు పేషంట్లు తీసుకోవచ్చా అనే అంశం పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.ఇప్పుడు షుగరు బాధితుల సంఖ్య ప్రతీ రోజు పెరుగుతోంది. మారుతున్న జీవన శైలి.. ఆహారపు అలవాట్లు.. పెరుగుతున్న ఒత్తిడి షుగరు బాధితుల సంఖ్య పెరగటానికి కారణాలుగా మారాయి. ఇదే సమయంలో షుగరు బాధితులకు ప్రణాళికా బద్దమైన జీవన శైలి ఎంత అవసరమో.. బ్రేక్ ఫాస్ట్ అదే స్థాయిలో కీలకం. ఎక్కువగా బ్రేక్ ఫాస్ట్ గా ఇడ్లీ – దోసె తీసుకుంటారు. వీటిల్లో బియ్యం, మినపప్పు నుండి ప్రోటీన్లు, బి విటమిన్లు, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు లభిస్తాయి. కాగా, దయాబెటిస్ ఉన్నవారు మితంగా ఇడ్లీ, దోసెలు తినవచ్చు, కానీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటి తయారీకి సాధారణ బియ్యానికి బదులుగా జొన్న, రాగి, మిల్లెట్ వంటి తృణధాన్యాలను కలిపి ఇడ్లీ, దోసెలు చేసుకోవడం ద్వారా వాటి గ్లైసెమిక్ ఇండెక్స్ (రక్తంలో చక్కెరను పెంచే రేటు) ను తగ్గించవచ్చు.ఇక.. ఇడ్లీని సాంబార్ లేదా కూరగాయలతో కలిపి తీసుకోవడం వల్ల ఆహారంలో ఫైబర్ శాతం పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. అదే విధంగా..ఏదైనా ఆహారాన్ని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ఛాన్స్ ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకేసారి ఎక్కువ ఇడ్లీలు, దోసెలు తినడం మానుకోండి. ఒక నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే,షుగరు చికిత్స తీసుకుంటున్నారు మాత్రం ఆహారంలో ఏవైనా మార్పులు చేసే ముందు లేదా ఏదైనా కొత్త ఆహారం గురించి నిర్ణయం తీసుకునే ముందు మీ వైద్యుడిని లేదా దయాబెటిస్ నిపుణుడిని సంప్రదించడం ద్వారా సమస్యలు పెరిగే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

# రూపాయి ఖర్చు లేకుండా బరువు తగ్గే సీక్రెట్!



ప్రస్తుతం ఇండియాలో ఊబకాయం సమస్య వేగంగా పెరుగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత వైద్య పరిశోధన మండలి గణాంకాల ప్రకారం.. గత కొన్ని దశాబ్దాలలో దేశంలో ఊబకాయం రేటు దాదాపు రెట్టింపు అయింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో 20–30 శాతం మంది పెద్దలు, 10–15 శాతం మంది పిల్లలు అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం దీనికి ప్రధాన కారణాలు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ఇటీవల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ట్వీట్ ద్వారా బరువు తగ్గడానికి ఒక 'బ్రహ్మాస్త్రాన్ని' సూచించింది.ఆర్జేడీ బిగ్ షాక్.. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, నలుగురు మాజీలపై వేటు !!కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తమ ట్వీట్‌లో ఇలా పేర్కొంది. "బరువు నియంత్రణలో తగిన హైడ్రేషన్ (నీరు త్రాగడం) కీలక పాత్ర పోషిస్తుంది. ఈరోజే మీ రోజువారీ నీటి వినియోగంపై దృష్టి పెట్టండి. ఆరోగ్యకరమైన శరీరం, ఫిట్ జీవనశైలి వైపు ఇది మీ మొదటి అడుగు కావచ్చు." ఈ సందేశంతో పాటు వారు ఒక గ్రాఫిక్స్‌ను కూడా పంచుకున్నారు అందులో:×బరువు నిర్వహణకు హైడ్రేషన్ అవసరం.×బరువు తగ్గడానికి తగినంత నీరు త్రాగాలి.×నీటి కొరత అలసట, బలహీనతకు దారితీయవచ్చు.×మానవ శరీరంలో 55–60% నీరే ఉంటుంది.బరువు తగ్గడానికి నీరు ఎలా సహాయపడుతుంది?అనేక అధ్యయనాల సమీక్షలో సాదా నీరు ఎక్కువగా తాగేవారిలో వైద్యపరంగా బరువు తగ్గే అవకాశం ఎక్కువ ఉందని, కాలక్రమేణా వారి బరువు పెరగడం కూడా తగ్గిందని కనుగొనబడింది. భోజనానికి ముందు 500 మిల్లీలీటర్ల నీరు త్రాగడం వల్ల మధ్య వయస్కులు, వృద్ధులలో ఆకలి తగ్గుతుంది. దీనివల్ల వారు తక్కువ శక్తిని వినియోగిస్తారు. హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్ సీనియర్ ఫ్యాకల్టీ ఎడిటర్, డాక్టర్ రాబర్ట్ హెచ్.ష్మెర్లింగ్ ప్రకారం.. "భోజనానికి ముందు నీరు తాగడం వల్ల మీ కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దాంతో మీరు త్వరగా ఆహారం తీసుకోవడం ఆపేస్తారు." దీని ద్వారా కొంత ప్రయోజనం లభిస్తుంది.ఎంతకు తెగించార్రా..పోర్న్ సైట్‌లో చిరంజీవి వీడియో వైరల్అసంపూర్ణమైన హైడ్రేషన్ ఊబకాయం, మధుమేహం వంటి ప్రతికూల ప్రభావాలకు దారితీయవచ్చని పరిశోధకులు కనుగొన్నారు. శరీరంలో అధిక సీరం సోడియం గాఢత త్వరగా వృద్ధాప్యం, అకాల మరణానికి కూడా దారితీస్తుందని హెచ్చరించారు. చక్కెరతో కూడిన తీపి పానీయాలకు బదులుగా నీరు త్రాగడం ద్వారా కాలక్రమేణా సగటున 0.33 కిలోల బరువు తగ్గుతుందని అధ్యయనంలో తేలింది.రోజుకు ఎంత నీరు త్రాగాలి?ఐసీఎంఆర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రకారం.. ఆరోగ్యకరమైన పెద్దలకు అవసరమైన నీటి (ద్రవ పదార్థాల) పరిమాణం వారి శరీర బరువు మరియు శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా పురుషులు రోజుకు ఎంత నీరు త్రాగాలంటే, వారి శరీర బరువులో ప్రతి కిలోగ్రాముకు 32 నుంచి 58 మిల్లీలీటర్ల (ఎశ్రీ) మధ్య నీరు తాగాలి. దీని ప్రకారం, వారి రోజువారీ నీటి అవసరం అంచనా వేయబడితే అది 2.24 నుండి 4.06 లీటర్ల వరకు ఉండవచ్చు. ఇక మహిళల విషయానికి వస్తే, వారి శరీర బరువులో ప్రతి కిలోగ్రాముకు 27 నుండి 52 మిల్లీలీటర్ల వరకు నీరు అవసరం అవుతుంది. ఫలితంగా, వారి రోజువారీ నీటి అవసరం అంచనా వేయబడితే అది 1.62 నుండి 3.12 లీటర్ల వరకు ఉండవచ్చు. అయితే, ఇక్కడ పేర్కొన్న నీటి పరిమాణం కేవలం అంచనా మాత్రమే. వాతావరణం, శారీరక శ్రమ స్థాయి (వ్యాయామం వంటివి), వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా ఈ పరిమాణం తక్కువగా లేదా ఎక్కువగా ఉండవచ్చు.

# వారం రోజులు చింతపండు వాడటం మానేయండి.. ఫలితం మీరు ఊహించలేరు




చింతపండు మన వంటకాలలో ముఖ్యమైన భాగం. కానీ, ఒక వారం పాటు చింతపండును పూర్తిగా మానేయడం వలన మీ శరీరంలో కొన్ని ఆసక్తికరమైన మరియు సానుకూల మార్పులు చోటుచేసుకోవచ్చు. ఈ మార్పులు ప్రధానంగా చింతపండులోని పుల్లని ఆమ్ల గుణాల ప్రభావం తగ్గినప్పుడు కనిపిస్తాయి.చింతపండును ఒక వారం పాటు తినకుండా ఉంటే మీ శరీరంలో కనిపించే కీలకమైన మార్పులు ఇక్కడ ఉన్నాయి. 1. కడుపులో మంట, ఎసిడిటీ తగ్గుముఖం చింతపండులో టార్టారిక్ ఆమ్లం (ఉంటుంది, ఇది పులుపుకు కారణం. దీన్ని అతిగా తీసుకునేవారికి తరచుగా కడుపులో మంట ఎసిడిటీ, గ్యాస్ లేదా తేన్పులు వంటి సమస్యలు వస్తాయి. చింతపండును మానేసిన కొద్ది రోజుల్లోనే, జీర్ణాశయంలోని ఆమ్ల స్థాయిలు కొంతవరకు సమతుల్యం అవుతాయి. దీని ఫలితంగా, మీకు ఎసిడిటీ మరియు కడుపు ఉబ్బరం ) సమస్యల నుండి ఉపశమనం లభించే అవకాశం ఉంది.2. దంతాల ఆరోగ్యం మెరుగుపడవచ్చు చింతపండు ఆమ్ల గుణాన్ని కలిగి ఉంటుంది కాబట్టి, దీన్ని ఎక్కువగా తీసుకుంటే అది దంతాల మీద ఉండే గట్టి పొర ను దెబ్బతీసే అవకాశం ఉంటుంది.పుల్లని ఆమ్ల పదార్థాలను తాత్కాలికంగా ఆపేయడం వలన, దంతాల ఎనామెల్‌పై ఆమ్ల ప్రభావం తగ్గుతుంది. దీంతో దంతాల సున్నితత్వం తగ్గి, అవి మరింత సురక్షితంగా మారతాయి. 3. మధుమేహం ఉన్నవారిలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరత్వం చింతపండు సహజంగా చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. డయాబెటిస్ మందులు వాడుతున్న వారు చింతపండు అధికంగా తీసుకుంటే, రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పడిపోయే ప్రమాదం ఉంటుంది.చింతపండు మానేసినప్పుడు, మధుమేహం కోసం మీరు తీసుకుంటున్న మందుల ప్రభావం మరింత స్థిరంగా పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. అయితే, ఈ విషయంలో డయాబెటిస్ ఉన్నవారు తప్పకుండా వైద్యుల సలహా తీసుకోవాలి. 4. రక్తం పలుచబడే () ప్రభావం తగ్గుదల రక్తం పలుచబడటానికి మందులు వాడుతున్న వారికి చింతపండు అదనపు ప్రభావం చూపవచ్చు. ఇది రక్తం గడ్డకట్టే ప్రక్రియను మరింత ఆలస్యం చేయవచ్చు. చింతపండు తీసుకోకపోవడం వలన మందులు తమ పనిని సరిగ్గా నిర్వహించడానికి, రక్తస్రావం అయ్యే ప్రమాదం కొద్దిగా తగ్గే అవకాశం ఉంటుంది. ' 5. కొన్ని పోషకాలు, యాంటీఆక్సిడెంట్ల లోపం చింతపండులో విటమిన్ ః1 (థయామిన్), విటమిన్ ః3 (నియాసిన్), పొటాషియం, మెగ్నీషియం మరియు ఐరన్ వంటి ముఖ్య పోషకాలు, అలాగే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ ఒక్క వారం పాటు చింతపండును మానేయడం వలన ఈ పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్ల లభ్యతలో చిన్నపాటి తగ్గుదల ఉంటుంది. కాబట్టి, వాటిని ఇతర పుల్లని పదార్థాలు (నిమ్మ, టొమాటో) లేదా పండ్లు, కూరగాయల ద్వారా భర్తీ చేసుకోవాలి. ముఖ్య గమనిక: చింతపండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఒక వారం పాటు దానిని మానేయడం వలన అతిగా తినేవారిలో మలబద్ధకం వంటి సమస్యలు రావచ్చు. కానీ, ఒక వారం అనేది తాత్కాలిక విరామం మాత్రమే కాబట్టి, పెద్దగా ప్రతికూల మార్పులు రావు. ఏదేమైనా, మీ ఆహారంలో పెద్ద మార్పులు చేసే ముందు వైద్యులు లేదా పోషకాహార నిపుణులను సంప్రదించడం ఉత్తమం.

# గుడ్లను ఫ్రిజ్‌లో నిల్వ చేసి తింటున్నారా... ఇది తెలుసుకోవాల్సిందే..!!



కోడిగుడ్లు. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరం. శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తాయి. అయితే, చాలా మంది మార్కెట్ నుండి తెచ్చిన గుడ్లను నేరుగా ఫ్రిజ్‌లో పెట్టి నిల్వ చేస్తారు. పదార్థాలను ఫ్రిజ్ లో ఉంచి తినటం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాగా, గుడ్ల విషయంలోనూ పలువురిలో అపోహలు ఉన్నాయి. ఫ్రిజ్ లో గుడ్లు ఎన్ని రోజుల ఉంచవచ్చు.. అసలు ఫ్రిజ్ లో నిల్వ చేసిన గుడ్లు ఆరోగ్యానికి మంచిదేనా అనే ప్రశ్నలకు నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. సాధారణంగా ప్రతీ ఇంటా గుడ్లను ఫ్రిజ్ లో వినియోగించటం కనిపిస్తుంది. గుడ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలనే ఉద్దేశంతో వాటిని ఫ్రిజ్‌లో పెడతారు. అయితే, గుడ్లను ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచి తినడం వల్ల, ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని అధ్యయనాలు నిరూపించాయి. గుడ్లను ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులు నిల్వ చేయడం వల్ల వాటిలోని పోషకాలు చాలా వరకు పోతాయని పరిశోధనలు చెబుతున్నాయి. దీనివల్ల గుడ్ల ద్వారా శరీరానికి లభించే ప్రయోజనాల కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని, ఇతర ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, సాధ్యమైనంత వరకు గుడ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా ఉండటం మంచిది. తప్పనిసరి అయితే, చాలా తక్కువ సమయం మాత్రమే ఫ్రిజ్‌లో ఉంచాలని సూచిస్తున్నారు. ఎక్కువ రోజులు గుడ్లను ఫ్రిడ్జ్?లో నిల్వ ఉంచి తినడం వల్ల.. వాటి పోషకాలు అందకపోగా.. ఇతర అనారోగ్య సమస్యలు ఎటాక్ చేసే అవకాశాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే వీటిని ఫ్రిడ్జ్?లో ఎంత తక్కువ ఉంచితే అంత మంచిది. గుడ్లను ఫ్రిజ్‌లో 3 లేదా 5 వారాలకు మించి నిల్వ చేయకూడదు. నిల్వ చేసినా ఫ్రిజ్ దిగువ భాగాన.. ఒక బాక్స్‌లో పెట్టి స్టోరేజ్ చేయాలి. ఫ్రిజ్‌లో నిల్వ చేసే ముందు గుడ్లను శుభ్రంగా నీటిలో కడిగి పెట్టాలి. అప్పటి ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు అవసరమైన వరకు గుడ్లను తెచ్చుకొని వినియోగించటం ద్వారా పోషకాలు ఉంటాయని.. ఫ్రెష్ గుడ్లు వినియోగం పెరుగుతుందని చెబుతున్నారు. కాగా.. ఎక్కువ రోజులు ఫ్రిజ్ లో ఉంచకుండా.. అవసరం మేర వరకు వినియోగిస్తే సమస్యలు ఉండవని సూచిస్తున్నారు.

# ఉదయం ఖాళీ కడుపుతో ఇవి 4 తింటే ఇన్ని లాభాలా..?



ఉదయం ఖాళీ కడుపుతో వీటిని 4 తింటే సహజంగా శక్తిని పెంచడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఎముకలను కూడా బలపరుస్తాయి. ఇందులో ఐరన్, కాల్షియం, సహజ చక్కెరలు సమృద్ధిగా ఉంటాయి. దాంతో శరీరానికి అనేక పోషకాలు అందుతాయి. ఆరోగ్యానికి అద్భుతమైన ఉదయపు ఆరంభం కోసం వీటిని కచ్చితంగా తినాలని వైద్యులు చెబుతున్నారు. అవే ఖర్జూరాలు. ఖర్జూరాలు ప్రతి రోజూ పరిగడుపున తింటే కలిగే అధిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు వివరిస్తున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో 4 ఖర్జూరాలు తినడం మొదలుపెడితే.. ఇవి సహజంగా శక్తిని పెంచడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఎముకలను బలపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరాల్లో ఐరన్, కాల్షియం, నేచురల్ షుగర్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అద్భుతమైన ఆహారం. అలాగే ఖర్జూరాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శక్తిని పెంచడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడటం, ఎముకలను బలోపేతం చేయడం, మెదడు పనితీరును మెరుగుపరచడం, మంటను తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వీటిలో ఉండే ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అనేక పోషకాలను ఇస్తాయి. అంతేకాక ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. ఖర్జూరాలు రక్తపోటును నియంత్రించడంలో సాయపడతాయి. అలాగే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇక ఖర్జూరాల్లో ఉండే పోషకాలు ఎముకలను బలోపేతం చేయడంలో సాయపడతాయి. అందువల్ల ఖాళీ కడుపుతో రోజుకు రెండు ఖర్జూరాలను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు వివరిస్తున్నారు. ఖర్జూరాలను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇక ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఐరన్, విటమిన్ సీ, విటమిన్ డీ తో పాటు విటమిన్ బీ కాంప్లెక్స్ కూడా ఉంటాయి. కనుక ఇది గర్భిణులకు మంచి ఆహారంగా చెప్తున్నారు వైద్యులు. అంతేకాక దీంట్లో ఉండే పోషకాలు మన జుట్టు, చర్మ సంరక్షణకు తోడ్పడతాయట. ఇక ఖర్జూరాల్లో ఉండే పీచు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి మలబద్ధకాన్ని నిరోధిస్తుంది. ఇందులో ఉండే పీచు రక్తంలో చక్కెర స్థాయిల్ని కూడా అదుపులో ఉంచుతుంది. పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నిదానించి రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా చేస్తుందని వైద్యులు చెబుతున్నారు.



# సినిమా





## బాలయ్య వారసుడు మళ్లీ ఊసేలేదే!

నటసింహ బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ విషయంలో ఆ మధ్య ప్రచారం ఏ రేంజ్ లో జరిగిందో తెలిసిందే. ఆ ఊపు చూసి మోక్షజ్ఞ ఎంట్రీ లాంఛనమే అనుకున్నారంతా. విదేశాల్లో శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావడం...ఇక్కడ బాలయ్య దర్శకుల ప్రయత్నాలు...సొంతంగా కుమారుడి కోసం



తానే స్టోరీ రాసారనే ప్రచారం ఈ తరహా హడావుడి చూసి? నందమూరి అభిమానులు ఖుషీ అయ్యారు. మా బాలయ్య బాబు కొడుకొస్తున్నాడని సంబరాలు చేసుకున్నారు. మొత్తానికి రాజమౌళి కూడా త్వరపడుతున్నారా? నటుడిగానా? రాజకీయ నాయకుడిగానా 2025 ముగింపు లేదా? కొత్త ఏడాది 2026 లోనైనా లాంచింగ్ గ్యారెంటీ అనుకున్నారు? కానీ ఇదంతా ప్రచారం తప్ప ఏమీ లేదని తాజాగా క్లారిటీ వచ్చేసింది. మోక్షజ్ఞ ఎంట్రీ విషయంలో జరిగిందంతా ఇదిగో పులి..అదిగో తోక అన్న ప్రచారం తప్ప ఏమీలేదు. బ్యాకెండ్ లో పనులు జరుగుతున్నా నందమూరి ఫ్యామిలీ ఎందుకనో ఎంట్రీ విషయంలో చాలా విషయాలు ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది. అతడిని నటుడిని చేయాలా? రాజకీయాల్లోకి తీసుకొచ్చి తాత వారసత్వాన్ని కొనసాగించాలా? అన్న చర్చ కూడా కుటుంబంలో జరిగినట్లు తాజాగా వార్త లొస్తున్నాయి.బాలయ్య వారసుడు భిన్నంగా: ఈ కారణంగానే మోక్షజ్ఞ సినిమా లాంచింగ్ విషయంలో డైలమాలో పడినట్లు ఓ వార్త వినిపిస్తుంది. అవన్నీ పక్కన బెడితే? మోక్షజ్ఞ కి ఇప్పటికే 31 ఏళ్లు నిండాయి. హీరోగా 21 ఏళ్లకే చాలా మంది వారసులు ఎంట్రీ ఇచ్చేసారు. ఇంట ర్మీడియట్ అయిన వెంటనే డిగ్రీ వయసు కాబట్టి? అదే సరైన సమయంగా భావించి చాలా మంది స్టార్లు స్టడీస్ లో ఉండగానే లాంచ్ అయ్యారు. సక్సెస్ అవ్వడంతో చాలా మంది స్టార్లు డిగ్రీలు కూడా సంపాదించలేకపోయారు. కానీ మోక్షజ్ఞ అలా కాదు. మంచి తెలివైన వాడు. బాగా చదువుకున్నాడు. కానీ నటుడిగా తెరంగేట్రం చేయాల్సిన వయసులనే చేయలేదు. నందమూరి అభిమానుల్లో అదో అసంతృప్తిగా మిగిలిపోయింది. మరి అభిమానుల కోరిక మేరకు వచ్చే ఏడాది అయినా లాంచ్ చేస్తారా? లేక అతడి కెరీర్ ని మరో రకంగా ప్లాన్ చేస్తున్నారా? అన్నది చూడాలి. ప్రస్తుతం మోక్షజ్ఞ మాత్రం హైదరాబాద్ లోనే ఉంటున్నాడు. అప్పుడ ప్పుడు డాడ్ సినిమా ఈవెంట్లలో కనిపిస్తుంటాడు. 'అఖండ 2' రిలీజ్ నేపథ్యంలో ఆ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో కనిపించే అవకాశం ఉంది. అదే సందర్భంగా ఏదైనా కొత్త కబురు వినిపించే అవకాశం లేకపోలేదు.

## అటా...ఇటా..క్లారిటీ ఎప్పుడు?

కన్నడ స్టార్ రిషబ్ శెట్టి 'కాంతార' రెండు విజయాలతో పాన్ ఇండియాలో పెద్ద స్టార్ అయ్యాడు. 'కాంతార చాప్టర్ వన్' ఏకంగా 800 కోట్ల వసూళ్లు సాధించడంతో రిషబ్ ఎంత పెద్ద స్టార్ అయ్యాడు అన్నది కళ్లకు కట్టినట్లు అయింది. దీంతో రిషబ్ తదుపరి పట్టాలెక్కించే ప్రాజెక్ట్ ఏది అవుతుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే తెలుగులో 'జై హనుమాన్' సీక్వెల్ లో నటిస్తున్నట్లు ప్రకటించాడు. ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ దర్శకుడు. 'హనుమాన్' లుక్ కూడా రిలీజ్ చేసారు. అలాగే బాలీవుడ్ లో 'ఛత్రపతి శివాజీ' బయోపిక్లో కూడా నటిస్తున్నాడు. సందీప్ సింగ్ ఈ సినిమాకు దర్శకుడు.ఈ చిత్రానికి సంబంధించి కూడా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయింది. హనమాన్ పాత్రకు..శివాజీ పాత్రకు రిషబ్ పర్ఫెక్ట్ గా సూట్ అయ్యాడు. దీంతో ఈ రెండు చిత్రాలపై భారీ అంచనాలు ఆకాశన్నంటుతున్నాయి. రెండు పోటా పోటీగా ఉండే చిత్రాలే. దీంతో రిషబ్ శెట్టి తదుపరి ఏ సినిమాను ముందుగా మొదలు పెడతాడు? అన్న దానిపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో రిషబ్ శెట్టి భాషల వారిగా ఛాన్స్ తీసుకుంటాడా? అతడి నిర్ణయం ఎలా ఉండబోతుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. 'కాంతార' చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు? అన్నది కాదనలేని నిజం.టాలీవుడ్ లో ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన సినిమా అంత పెద్ద సక్సెస్ సాధించిందంటే తెలుగు ప్రేక్షకులే కారకులు. ఇక్కడ సాధించిన



విజయంతోనే హిందీలో పేరొచ్చింది. ఈ నేపథ్యంలో 'కాంతార చాప్టర్' ని పాన్ ఇండియాలో రిలీజ్ చేయగలిగారు. తెలుగు ప్రేక్షకులు అభిమానించారు. తెలుగు స్టార్స్ తో నూ రిషబ్ కి మంచి ర్యాపో ఉంది. ఆ రకంగా రిషబ్ శెట్టి భావిస్తే ముందుగా 'జై హనుమాన్' చిత్రాన్ని పట్టాలెక్కించే అవకాశం ఉ ంటుంది.అలా కాకుండా రెండు ప్రాజెక్ట్ లు ఒకేసారి పట్టాలెక్కించే అవకాశం ఉంటుందా? అందుకు ఎంత మాత్రం ఛాన్స్ లేదు. రెండు ఆషామాషీ కథలు కాదు. ఒకేసారి పూర్తి చేయడం సాధ్యం కానివి. పాత్రల పరంగా రిషబ్ ప్రత్యేకంగా సన్నధం కావాల్సి ఉంటుంది. మ్యాకప్ వేసుకోవడానికే గంటల సమయం పడుతుంది. బ్యాకెండ్ వర్క్ మాటల్లో చెప్పలేనిది. అతి పెద్ద భారీ సెట్లు నిర్మించి పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ లు. కాబట్టి ఏకకాలంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం కానిదే. మరి దీనిపై రిషబ్ శెట్టి క్లారిటీ ఎప్పుడిస్తాడో చూడాలి.

## 'ది గర్ల్‌ఫ్రెండ్' వెనుక సితార వంశీ కథ



రష్మిక మందన్న లీడ్ రోల్‌లో, రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో వస్తున్న ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాపై బజ్ గట్టిగానే ఉంది. అయితే, ఈ ప్రాజెక్ట్ టేకాఫ్ అవ్వడం వెనుక, నిర్మాత ధీరజ్ మొగిలినేని రీసెంట్ ఇంటర్వ్యూలో ఒక ఆసక్తికరమైన బ్యాక్‌స్టోరీని రివీల్ చేశారు. ఈ కథకు అసలు మూలం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ అని తెలిపారు. నిర్మాత ధీరజ్ కు 'ది గర్ల్‌ఫ్రెండ్' కథను మొదటిసారి పరిచయం చేసింది నాగవంశీనేనట. "వంశీకి ఈ విషయం గుర్తుందో లేదో కూడా నాకు తెలియదు" అంటూ ధీరజ్ నవ్వేశారు. డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ మొదట ఈ కథను సితార బ్యానర్‌లో చేద్దామనుకుని వంశీకి ఇచ్చారు. అప్పుడు వంశీ, ఆ స్క్రిప్ట్‌ను చదవమని ధీరజ్‌కు ఇచ్చారట."అయితే, ఆ సమయంలో ఆ ప్రాజెక్ట్ సెటప్ పూర్తిగా వేరుగా ఉంది.. ఆ రోజు వంశీ అనుకున్న సెటప్, హీరో వేరు. హీరోయిన్‌గా కూడా ఒక కొత్త అమ్మాయిని అనుకున్నారు. బహుశా ఆ టైమ్‌లో అది కమర్షియల్‌గా వర్కవుట్ అవ్వదేమో అని, లేదా వంశీ వేరే పనుల్లో బిజీగా ఉండటం వల్లో ఆ ప్రాజెక్ట్ ముందుకు కదల్లేదు" అని ధీరజ్ చెప్పారు. కట్ చేస్తే, చాలా ఏళ్లు గడిచిపోయాయి. ధీరజ్ నిర్మించిన 'బేబీ' సినిమా బ్లాక్‌బస్టర్ అయిన తర్వాత, ఆయన రష్మికతో ఒకసారి మాట్లాడారు. ఆ టైమ్‌లో రష్మిక మాట్లాడుతూ, "బేబీ లాంటి కథలు నాకెందుకు చెప్పరు? నాకు కూడా గుర్తుండిపోయే క్యారెక్టర్లు, కాలేజ్ స్టోరీలు చేయాలని ఉంది" అని అన్నారట. "ఆమె అప్పటికే 'పుష్ప', 'యానిమల్' లాంటి పెద్ద సినిమాల్లో మెచ్యూర్డ్ రోల్స్ చేస్తూ, ఈ కాలేజ్ లైఫ్‌ను మిస్ అవుతున్నట్లు ఆమె ఫీల్ అయింది" అని ధీరజ్ అన్నారు. రష్మిక ఆ మాట అనగానే, ధీరజ్‌కు వెంటనే ఏళ్ల క్రితం వంశీ ఇచ్చిన 'ది గర్ల్‌ఫ్రెండ్' కథ గుర్తొచ్చింది. వెంటనే రాహుల్‌ను పిలిచి, ఈ ప్రాజెక్ట్‌ను లైన్‌లోకి తెచ్చారు. అలా, ఒకప్పుడు సితార బ్యానర్‌లో వేరే హీరో, కొత్త హీరోయిన్‌తో అనుకుని ఆగిపోయిన కథ, ఇప్పుడు గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని నిర్మాణంలో, రష్మిక లీడ్ రోల్‌గా సెట్ అయింది. ధీరజ్ మాట్లాడుతూ, "ప్రతీ కథకూ ఒక టైమ్ రావాలి. కొన్ని కథలు నలుగురైదుగురు హీరోలను తిరిగి, ఫైనల్‌గా ఒకరి దగ్గర లాక్ అవుతాయి.






## మహేష్ తోనే కాదు, ఎన్టీఆర్ తో కూడానా?

ఆర్ఆర్ఆర్ తర్వాత మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నుంచి వచ్చిన దేవర సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుంది. అప్పుడెప్పుడో అరవింద సమేత తర్వాత తారక్ నుంచి వచ్చిన సోలో సినిమా కావడంతో దేవర మూవీకి ఫస్ట్ నుంచే భారీ అంచనాలున్నాయి. పైగా వీరిద్దరి కలయికలో గతంలో వచ్చిన జనతా గ్యారేజ్ కూడా హిట్ అవడంతో దేవర కు ఆ పాయింట్ కూడా బాగా కలిసొచ్చింది. రెండు భాగాలుగా దేవర కథ భారీ అంచనాల నడుమ రిలీజైన దేవర కు టాక్ పరంగా మిక్స్డ్ టాక్ వచ్చింది కానీ కలెక్షన్లు మాత్రం భారీగా రాబట్టుకుంది. అయితే దేవర కథ చాలా పెద్దదని, దాన్ని ఒక సినిమాలో చెప్పడం వీలవదని దేవరను రెండు భాగాలుగా చేసి దేవర1, దేవర2 లుగా రిలీజ్ చేస్తామని డైరెక్టర్ ముందే అనౌన్స్ చేయగా, గతేడాది దేవర1 రిలీజై ఫ్యాన్స్ ను బాగా శాటిస్‌ఫై చేసింది. దేవర2పై భారీ అంచనాలు అయితే దేవర సినిమాలో కంటే దేవర2లోనే కథ ఎక్కువ ఉండటంతో దేవర2పై అంచనాలు పెరిగాయి. దేవర1లో మిగిలిన ఎన్నో ప్రశ్నలకు దేవర2లో సమాధానం దొరకనుంది. ఇదిలా ఉంటే ఇప్పుడే దేవర2 గురించి టాలీవుడ్ సర్కిల్స్ లో కొన్ని వార్తలు వినిపిస్తున్నాయి.



దేవర2లో మరో భామను హీరోయిన్ గా తీసుకోవాలని కొరటాల భావిస్తున్నట్టు తెలుస్తోంది. దేవర2లో కీలక పాత్ర కోసం బాలీవుడ్ హీరో దేవర1 కోసం ఆల్రెడీ బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ ను రంగంలోకి దింపిన కొరటాల, ఇప్పుడు దేవర2 కోసం మరో హీరోయిన్ ను తీసుకోవాలని అనుకుంటున్నారట. ఆ హీరోయిన్ మరెవరో కాదు, ప్రియాంక చోప్రా. ఆల్రెడీ ప్రియాంక చోప్రా ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు సరసన నటిస్తుండగా, ఇప్పుడు ఈ సినిమాలో కూడా ప్రియాంక నటించనుందని అంటున్నారు. మరి ఈ వార్తల్లో నిజమెంతన్నది తెలియాల్సి ఉంది. మరో హీరోయిన్ తో పాటూ ఓ బాలీవుడ్ హీరోను కూడా దేవర2 కోసం తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్న తారక్, ఆ సినిమాను పూర్తి చేసి డిసెంబర్ నుంచి దేవర2ను సెట్స్ పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట.

## అచ్చియమ్మ ఆయన అమ్మమ్మ పేరా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా బుచ్చిబాబు సానా 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో చరణ్ 'పెద్ది' పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లతో చరణ్ పాత్ర ఎలా ఉంటుంది? అన్నది ఓ ఐడియా వచ్చింది. పూర్తి మాస్ కోణంలోసాగే రోల్ గా హైలైట్ అవుతుంది. అలాగే జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' అనే అమ్మాయి పాత్రలో నటిస్తుంది. ఇందులో మోడ్రన్ అచ్చియమ్మగా కనిపిస్తుంది. 'పెద్ది' ప్రేమికురాలి రోల్ అది. ఆ రెండు పాత్రల మధ్య రొమాన్స్ కూడా ఘాటుగానే ఉంటుందని ఇప్పటికే ప్రచారంలో ఉంది. అచ్చియమ్మ వెనుక కారణం: అయితే జాన్వీకపూర్ పాత్రకు అచ్చియమ్మ అనే పేరు పెట్టడంతో విషయం ఆసక్తికరంగా మారింది. ప్రత్యేకంగా అచ్చియమ్మ అన్నది హైలైట్ గా మారింది. సాధారణంగా ఇలాంటి పేర్లు పాత సినిమాల్లో కనిపిస్తుంటాయి.

ఆ తర్వాత కాలంలో కూడా ఏ హీరోయిన్ కు ఇలాంటి పేరు పెట్టలేదు. ఎంత పాత సినిమాలు చేసినా పేర్ల వరకూ మోడ్రన్ గా ఉండేలా చూసుకునే వారు దర్శకులు. కానీ 'పెద్ది' లో హీరోయిన్ పాత్ర పేరు మాత్రం ఇప్పుడు హైలైట్ గా మారింది. ప్రత్యేకంగా అచ్చియమ్మ అని పెట్టడానికి గల కారణాలు ఏంటి? అని ఆరాలు మొదలయ్యాయి. స్వచ్ఛమైన తెలుగు పేరు: ఈ నేపత్యంలో హీరోయిన్ పాత్ర అలాంటి పేరు డిమాండ్ చేయడంతో పాటు..బుచ్చిబాబు అమ్మమ్మ గారి పేరు కూడా అచ్చియమ్మ అని ఫిలిం సర్కిల్స్ లో మాట్లాడుకుంటున్నారు. ఈనేపథ్యంలో జాన్వీ కపూర్ పాత్ర కు గుర్తుగా అచ్చియమ్మ అని పేరు పెట్టారని చర్చ జరుగుతుంది. మరి ఇందులో నిజమెంత? అన్నది తేలాలి. ఏది ఏమైనా ఈ పేరు పెట్టడం అన్నది పెద్ద సాహసమే. 'రంగస్థలం'లో హీరోయిన్ సమంత పక్కా పల్లెటూరి అమ్మాయి పాత్రలో కని పిస్తుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**